తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
మంగళవారం 11 ఫిబ్రవరి 2025
పేజీలు-20

# గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలి



రోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో కోస్గి రోడ్డు వెడల్పు పనులపై

## కొత్త రేషన్ కార్డులపై

# గందరగోళం



- జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది
- ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు
- మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది.

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి.. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తాజాగా పౌరసరఫరాల శాఖ ఈసేవ డైరెక్టర్‌కు కూడా లేఖ రాసింది. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా అన్ని మీసేవ కేంద్రాల్లో స్వీకరించాలని లేఖలో పేర్కొంది. ఈమేరకు అదే రోజు రాత్రి 8:30 గంటలకు మీ సేవ వెబ్‌సైట్‌లో ఆప్షన్ ఇచ్చింది. శనివారం ఉదయం వరకు ఆప్షన్ ఉంది. శనివారం ఉదయం ఈ ఆప్షన్ - మిగతా2లో

# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

హైదరాబాద్

స్థానిక ఎన్నికల సమరానికి తెలంగాణ సిద్ధం కాబోతుంది..! ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల సంఘం నుంచి అధికారికంగా ప్రకటన రానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. త్వరలోనే షెడ్యూల్ - మిగతా2లో



# ప్రజావాణికి 41 ఫిర్యాదులు



## బరిలో ఉంటామన్న కడియం శ్రీహరి

**వరంగల్ :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.కొద్దిరోజులుగా తమ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టు, సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతోంది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని.. ఆ ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని చెబుతోంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పట్టుదలని విక్రమార్కుడి లాగా న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తున్నారు.కానీ అదే తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితిలోకి రెండు పర్యాయాలు ఎందుకు ఆహ్వానించారో మాత్రం కేటీఆర్ చెప్పడు. పైగా దానిని ప్రజాస్వామ్య విజయంగా చెబుతుంటాడు. 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకోవడానికి నాడు భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ రాజకీయ పునరేకీకరణగా అభివర్ణించారు. అంతేకాదు అది రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకు నాంది పలికిందని జబ్బలు చేర్చుకున్నారు. పైగా ఎమ్మెల్యేలను ఆయా పార్టీలు కాపాడుకోవాలని.. మా విధానాలు నచ్చి వారు మా పార్టీలో చేరితే మేము ఎందుకు వద్దంటామని కెసిఆర్ సుభాషితాలు చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టి కోర్టులలో కేసులు వేసి.. ప్రజాస్వామ్య సూత్రాల గురించి వల్లిస్తున్నారు. అదేంటో అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి పూర్తిగా ప్రజాస్వామ్య ధోరణిలో వెళ్తుంది. అదే అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించిందో ఆ పార్టీ పెద్దలు మర్చిపోయారు కాబోలు. ఇటీవల కేటీఆర్ ఢిల్లీ వెళ్ళినప్పుడు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ విమర్శలు చేశారు..పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. పారిపోయే పరిస్థితి అసలే లేదని తేల్చి చెప్పారు. ఫిరాయింపులపై మాట్లాడే అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎక్కడిదని ఆయన అన్నారు.. గడచిన పది సంవత్సరాలలో 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితి లోకి చేర్చుకొని.. మంత్రులను చేసిన ఘనత ఎవరిదని ప్రశ్నించారు.." ప్రజాస్వామ్య విలువల గురించి భారత రాష్ట్ర సమితి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ భయపడేది లేదు. నేను ప్రజల మనిషిని. ప్రజల్లో ఉన్న మనిషిని. ఎన్నికలను కచ్చితంగా ఎదుర్కొంటాను. కచ్చితంగా ప్రజల మెప్పు మరోసారి పొందుతాను. అందులో అనుమానం లేదు. నేను ప్రజలలో నుంచి వచ్చిన నాయకుడిని. రబ్బర్ స్టాంప్ నాయకుడిని కాదు.. నాకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్నో పదవులు అనుభవించాను. అన్నింటికీ న్యాయం చేశాను. ఇప్పుడు కూడా నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేస్తూనే ఉన్నాను. ఇలాంటి ప్రతి ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని" కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు భారత రాష్ట్రపతి వరంగల్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించింది. అయితే దానిని తప్పుపడుతూ కడియం కావ్య.. తాను భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేయలేనని.. ఆ పార్టీలో ఉండలేనని.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలో తాను కొనసాగలేనని కేసీఆర్ కు లేఖ రాసింది. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించింది..

## నష్టాల్లో కొనసాగుతున్న వంకాయ పంట

**కాకినాడ :** నల్లజర్ల మండలం అనంత పల్లి లో రైతులు మరో మారు వంగతోటను దున్నేస్తున్నారు. తెల్ల వంకాయ ధర ఇటీవల కాలంలో రెండు రూపాయలకు పడిపోవడంతో తాజాగా నీలం వంకాయ కూడా కేజీ మూడు రూపాయలకు చేరుకోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయం నాటికి రోజు ఏదో ఒక మూలన ఈ ఘటన జరగడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ :** గత పదేళ్ళ కాలంలో సికింద్రాబాద్ లో తాము ప్రారంభించిన చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తామని, అందుకు ఎన్ని కష్టాలైన ఎదుర్కొనేందుకు సిద్ధమని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫల్ మండీ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ లో రూ.20 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సి.సీ. రోడ్డు నిర్మాణం పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. సితాఫల్ మండీ పరిధిలో అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ తో పాటు జీ.హెచ్.ఎం.సీ.,జలమండలి, రెవిన్యూ అధికారులు విద్యా సాగర్, స్వర్ణ లత, కౌశిక్, కుశాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఒద్దు అని అరవరోజు నిరసన

**సంగారెడ్డి :** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మహిళలు, గ్రామ యువకులు రైతులు పాల్గొన్నారు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ జరిగింది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేసారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్, డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను కాపాడండి. భవిష్యత్తు తరాలను కాపాడండి, డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతాం. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెప్పారు.

## కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం 15వ మెట్రో పాలిటీన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో డీజిల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నం చేసింది. పోలీసులు స్పందించి మహిళను కాపాడారు. యాచారం మండలంలో మధన్ గౌరెల్లి కేస్లి తండా గ్రామానికే చెందిన కమల కు 35 ఏండ్ల క్రితం చంద్రియ నాయక్ వివాహం జరిగిందీ. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. 20 ఏండ్లు కాపురం చేసిన తరువాత చంద్రియ నాయక్ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి ఇద్దరూ వేరు వేరుగా ఉంటున్నారు..చంద్రియ నాయక్ కు రెండు ఎకరాల భూమి ఉంది. తన మొదటి భార్యకు ఇవ్వకుండా అమ్ముకోవాలని ప్రయత్నం చేస్తుండగా అడ్డుకుని కోర్టు లొ కేసు వేసింది. కోర్టు లో కేసు నడుస్తుండగానే 20 గుంటల భూమి అమ్మేశారు. దింతో విసిగి పోయిన కమల ఇద్దరు లాయర్ల కు డబ్బులు ఇచ్చి ఎలాగైనా భూమి సాధించాలని ప్రయత్నం చేసింది.. నాలుగు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరిగి విసుగు చెందిన కమల ఈ రోజు కోర్టు కేసు ఉన్నందున వచ్చి డీజిల్ పోసుకొని ఆత్మ హత్య యత్నం చేసింది పోలీసు అడ్డుకున్నారు. నా భర్త భూమి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు నాకూ న్యాయం చేయాలని డీజిల్ పోసుకొని చనిపోవాలనుకున్నాని కమల ఆవేదన వ్యక్తం చేసింది.

## కార్పోరేటర్‌పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తాను చేసే తప్పులను సైతం చూసుకోవాలని హితవు పలికారు కాంగ్రెస్ పార్టీ నేతలు. బాలానగర్ డివిజన్లోని వినాయక నగర్ లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ హైకోర్టు సెప్టెంబర్ లో ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదంటూ సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

## కొత్త రేషన్ కార్డులపై గందరగోళం

-మొదటిపేజీ తరువాయి

మాయమైంది. అప్పటికే అర్హులు మీసేవ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. అయితే ఆప్షన్ తొలగించిన విషయం తెలియని మీసే వకేంద్రాల నిర్వాహకుల దరఖాస్తుల స్వీకరణకు ప్రయత్నించారు. తర్వాత ఆప్షన తొలగించిన విషయం గుర్తించి విషయం చెప్పడంతో అందరూ నిరాశగా వెనుదిరిగారు. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజావాణి దరఖాస్తులను మాత్రమే ప్రాసెస్ చేస్తామని తెలిపారు. ఈ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ చేయించడం తమ ఉద్దేశమన్నారు. ఇక ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో ఏమైనా మర్పులు, చేర్పులు ఉంటే మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

వెల్లడయ్యే సూచనలు ఉన్నాయి.స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేసే పనిలో పడింది. ఇదే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇదిలా ఉంటే మరోవైపు షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ? ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. క్షేత్రస్థాయిలో ఉన్న నేతలు కూడా?. పార్టీ గెలుపు కోసం కృషి చేసే దిశగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదిపేస్తున్నారు. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్ గా ఉండాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తా చాటాలని బీఆర్ఎస్ తో పాటు బీజేపీ చూస్తున్నాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆశావాహులు పావులు కదిపేస్తున్నారు. రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రాగానే? మరింత దూసుకెళ్లాలని భావిస్తున్నారు. చాలా రోజులుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. గెలుపు కోసం అవసరమైన అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే? పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

## రాజేంద్రనగర్ లో రవాణా శాఖ అధికారుల దాడులు

**రంగారెడ్డి :** ప్రైవేటు ట్రావెల్స్ బస్సు లపై రవాణా శాఖ అధికారుల కొరడా ఝులిపించారు. రాజేంద్రనగర్ లో తనిఖీలు చేసారు. తెలంగాణ రాష్ట్ర టాక్స్ కట్టకుండా తిరుతున్న నాలుగు బస్సులు సీజ్ చేసారు. రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు మేరుపు దాడులు నిర్వహించారు. వైఏఎస్ ట్రావెల్స్, ఎస్ఆర్ ట్రావెల్స్, ఎస్ఆర్ఎస్ ట్రావెల్స్, విజయానంద్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేసి సీజింగ్ యార్డ్ కు తరలించారు.

## అధికారి ఆడియో లీక్ అవినీతి భాగోతం బట్టబయలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఓ అధికారి ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది. అడ్డగోలుగా చేస్తున్న అవినీతి భాగోతం బయటపడింది రుద్రారం గ్రామ పంచాయతీ అధికారి రాజ్ కుమార్ ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది, ఇందులో కీలకంగా కారోబార్ రాజు ప్రమేయం ఉన్నట్టు ఫోన్ సంభాషణలో స్పష్టం అవుతుంది. రాజకీయనాయకుల దగ్గరికి మీడియా జోలికి ఎందుకు, ఎవర్ని ఎవర్నో మేనేజ్ చేస్తున్నారు నాలుగు రూపాయలు నాకు ఇస్తే నేను చెయ్యనా.అంటూ గ్రామ పంచాయతీ అధికారి చేసిన సంబాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది నేను ఎన్నో సెటిల్మెంట్ చేశాను నీకు చేయనా అని ఫోన్ సంభాషణ లో తేట తెల్ల మవుతుంది నా అన్నదండలు నీకు పుష్కలంగా నీకు ఉంటాయి నేను ఉండేది రెండు నెలలలో మూడు నెలలలో నీకు కావాల్సింది నేను చేస్తా, నాకు కావలసింది నాకు చెయ్ అని ఆ వ్యక్తి ఫోన్ చేస్తే అంతలా భయపడాల్సిన అవసరం ఆ అధికారికి ఎందుకు వచ్చిందో ఫోన్ సంభాషణలో విస్తూ పోయే

# చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ అంశంపై సమావేశం

**-కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్**




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

భారతదేశంలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని రాయవరం గ్రామపంచాయతీ పరిధిలో పాత రాయవరం గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు పెళ్లిళ్లు చేయరాదని. 21 సంవత్సరాలలోపు మగ పిల్లలకు వివాహాలు చేయరాదని కోరారు. బాల్య వివాహాలు చేస్తే వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంకొండ రాజు. రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య. శ్రీశైలం. సలేశ్వరం మల్లయ్య. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ కు ఘన నివాళి అర్పించిన ఆయా ప్రజా సంఘ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:**

గద్వాల కేంద్రంలో అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలం యాక్తపుర్ గ్రామ వాసి తెలంగాణ ఉద్యమకారుడు ప్రభాకర్ కు 6వ వర్ధంతిని ఘనంగా నివాళి అర్పించిన ఆయా ప్రజా సంఘ నాయకులు అనంతరం వాళ్ళు మాట్లాడుతూ..ప్రభాకర్ నిత్యంపేద ప్రజలకోసం పరితపించే నాయకుడు సమాజం కోసం పరితపించే నాయకుడు అకాల మరణంతో నడిగడ్డ ప్రజల కు తీరని లోటుగా,ముఖ్యంగా పేద ప్రజలకు.ఎంతో మంది నిరుపేదలకు,నిస్సహాయకులకు,బడీ ఈడు పిల్లలకు నిత్యం సహాయం చేసేవాడు ప్రభకరన్న అండగా నిలేచే వారని అనేక ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది,వామ పక్ష భావజాలం తోటి వారికి సహపడే గుణం ఆయన సొంతం అని అన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ ప్రజాసంఘాలు,అఖిల పక్ష నాయకులు,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రాజశ్రీ గార్లపాడ్ ఈరన్న స్వామి ఆలయంలో లో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం రాజశ్రీ గార్లపాడులో ఉరుకుంద ఈరన్న స్వామి వారి సన్నిధిలో ఆలయ నిర్మాత ఉసేన్ స్వామి అధ్యక్షతన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి ఉసేన్ స్వామి గ్రామ ప్రజలు వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కేద్రీ నాథ్ కు చెందిన అఘోర శివ రుద్ర స్వామి నాగ సాధువులు హైందవ మతం గురించి సనాతన ధర్మం గురించి మాల యొక్క నియమ నిబంధనలు మన యొక్క సాంప్రదాయాలు సనాతన ధర్మాన్ని రక్షించడం కోసమే మనం ఎలాంటి కట్టుబాట్లు ఉండాలి అని అక్కడికి వచ్చిన భక్తులకు మాలాధారణ శివ స్వాములకు వివరించడం జరిగింది.అలాగే అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్టించిన తరువాత హిందువులలో భక్తిత్వం పెరిగిందని చాటిచెప్పారు.అదేవిధంగా అఘోర స్వామి మన యొక్క భూములు మన యొక్క దేవాలయాలను పరిరక్షించుకోకపోతే మన సనాతన ధర్మం అంతరించిపోతుంది మన యొక్క భావితరాల వారికి ఎలాంటి ఆధారాలు లేకుండా పోతాయి కావున మన యొక్క ధర్మాన్ని మన యొక్క గుడిని బడిని మనమే రక్షించుకోవాలి మన ఇంటిని ఎలా కాపాడుతాము మన ధర్మాన్ని అలా కాపాడుకోవాలి అని తెలియజేశారు.అక్కడికి వచ్చిన భక్తాదులకు శివ స్వాములకు అన్న వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వచ్చిన అతిథులకు సన్మాన కార్యక్రమాలు ఉసేన్ స్వామి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజశ్రీ గార్లపాడు ప్రజలు,వివిధ గ్రామాల నుండి మండలాల నుండి వచ్చిన భక్తాదులు,శివ స్వాములు,అన్నదాతలు సత్యనారాయణ, నరసింహారెడ్డి ,షేక్పల్లి నర్సింలు,సోమనాద్రి, అనేకమంది భక్తాదులు అక్కడికి పాల్గొని విజయవంతం చేసినందుకు గార్లపాడు ఈరన్న హుస్సేన్ అప్ప స్వామి వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ వర్కర్లకు పని భద్రత కల్పించాలి: గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్

**గద్వాల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు (అనుబంధం )ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ,మల్దకల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులకు 5వ,తేది లోపు కార్మికులకు జీతాలు చెలించాలి.జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రతినెల 5వ,తారీఖు లోపు వేతనాలు ఇవ్వాలి.పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.గ్రామపంచాయతీ వర్కర్స్ ఎన్నో ఏళ్ల తరబడి ఎండనక,వాననక ఊరిని పరిశుభ్రంగా ఉంచుతూ జీతాలు ఇచ్చిన, ఇవ్వకపోయినా పస్తులు ఉంటూ ఊరి బాగోగుల కొరకై పాటుపడుతున్నటువంటి కార్మికుల జీతాలు నెల నెల ఇవ్వకపోవడం సిగ్గుచేటు.మల్దకల్ మండలంలో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీమేష్, ఆంజనేయులు,సవరన్న,మల్లెం దొడ్డి రాముడు,నర్సింహులు, రంగన్న,రాముడు,తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్-బొందరపల్లి గ్రామాల మధ్య 2.90 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన బీటీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందని,అందులో భాగంగానే ఈ రోజు పెద్దాపూర్-బొందలపల్లి రెండు గ్రామాల ప్రజల ఇబ్బందులను తీర్చేందుకే నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.సంబంధిత కాంట్రాక్టర్ త్వరత గతిన పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,మండల పార్టీ ప్రెసిడెంట్ కోటయ్య,కాంగ్రెస్ నాయకులు కొండ నగేష్,మాధవరెడ్డి,రమేష్,గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి ఎస్పీ టీ.శ్రీనివాస రావు

గద్వాల ఫిబ్రవరి10 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఎస్పీ కార్యాలయానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పై వచ్చిన 06 మంది భాదితుల సమస్యలను.డిఎస్పి మోగిలయ్యా,ఆలంపూర్,గద్వాల,శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో విచారణలో ఏలాంటి జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.సోమవారం వచ్చిన ఫిర్యాదుల లో భూవివాదాలకు సంబంధించి -02,కుటుంబ/ఇతర తగాదాలకు సంబందించి -02,ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.



# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వే శాంతి భద్రతల మధ్య పూర్తి చేయాలి

-మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మొదటి దశ భూ సర్వే ని పూర్తిచేయాలని మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చిన మల్టీజోన్ -2 ఐజీపీ సత్యనారాయణకు, జోగులాంబ జూన్ 7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్, నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్ లు స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద పూల బొక్కె ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వే గురించి చర్చించారు.ఈ సందర్భంగా మల్టీ జోన్ -2 ఐజీపి సత్యనారాయణ గారు మాట్లాడుతూ... నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం లర్ యాక్ట్.2013 ప్రకారం భూ సర్వేను చట్ట ప్రకారం చేయడం జరుగుతుంది.అలాగే ల్యాండ్ సర్వే చేసే సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రేరేపించినట్లు రుజువైతే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారికి సూచించారు.అయితే సర్వే చేసే సమయంలో అసలు భూమి లేని వాళ్ళే ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. సర్వేమొదటి దశ భూ సర్వే జరిగే సమయంలో ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు



ఉంటే నోటిఫికేషన్ 60 రోజుల లోపు నారాయణ పేట ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కు తమ తమ అభ్యంతరాలు తెలపాలని ఆయన కోరారు. కానీ నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో కొనసాగుతున్న భూ సర్వే ను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఐజి సత్యనారాయణ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నర్వ విద్యార్థి ఎంపిక

-అభినందించిన ఉపాధ్యాయులు.

నర్వ మండలం ఫిబ్రవరి - 10 ( ప్రజా జ్యోతి )

జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న నర్వ గ్రామానికి చెందిన కావలి సురేష్ అనే విద్యార్థి ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్,రిటైర్డ్ పిఈటి గోపాలం తెలిపారు.ఈ నెల 21,22,23వ తేదీలలో నల్లగొండలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఆడేందుకు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నర్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కావలి సురేష్ ను నర్వ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ శాలువాతో సన్మానించారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థితికి చేరుకొని పుట్టిన గ్రామానికి,చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఆదివారం నాడు జరిగిన సైక్లింగ్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఆర్ అశ్విని,సి స్వప్న లకు సర్టిఫికెట్ ప్రధానం



చేశారు.మరియు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొన్న అజహర్,కళ్యాణ్ లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్,పాఠశాల పి.డి స్వరూప,ఉపాధ్యాయులు మల్లేష్,మన్యం,శ్రీనివాసులు, స్నేహ,పాఠశాల పూర్వ విద్యార్థి ఆర్.అయ్యన్న,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన ఫ్రేమ్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎస్ శేఖర్



గద్వాల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో నూతన ఫ్రేమ్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ షాప్ యజమాని ఫ్రేమ్ కుమార్,రవి కు శుభాకాంక్షలు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ శేఖర్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ వృత్తిలో ఓపికతో పని చేస్తూ ముందుకు నడుచుకోవాలని,బిజినెస్ లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుకు వెళ్లాలని,అలాగే కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ కలిసికట్టుగా ముందుకు నడుచుకోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ తో పాటు వేణుగోపాల్,నరేష్,వెంకటేష్,గౌస్,అంజి,ప్రశాంత్,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.ద

# ఆలయ ప్రాణ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నూతనంగా ఆలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,సింగల్ విండో చైర్మన్ వెంకటస్వామి,కాంగ్రెస్ నాయకులు వేణు,కొండ నగేష్ లు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 20 ఫిర్యాదులు




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి

ఫిబ్రవరి10:నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు.ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చర్యలు ఏవి సారు ?



చిన్నంబావి మండలం ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం విలేకరుల సమావేశంలో కొప్పునూరు గ్రామ వాస్తవ్యులు మాట్లాడుతూ కొప్పునూరు గ్రామంలో ఐదవ వార్డు బీసీ కాలనీలో దాదాపుగా 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వేసిన హ్యాండ్ పంపు బోరు గ్రామ ప్రజల దాహార్తి తీర్చింది నేటికీ మంచినీటిని అందిస్తుంది .కానీ కొందరు స్వార్థం వల్ల హ్యాండ్ పంపు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. హ్యాండ్ పంపు తొలగించి లెట్రిన్ గుంతగా మార్చేసినారు ఇట్టి విషయమై జనవరి నెల 23వ తేదీ నాడు ఉన్నత అధికారులైన గ్రామపంచాయతీ సెక్రటరీ. ఎంపీడీవో .ఎమ్మార్వో .పోలీస్ స్టేషన్ .కలెక్టర్ ఆఫీస్ గార్లకు వినతి పత్రాలు ఇచ్చి హ్యాండ్ పంపును స్వాధీనం చేసుకున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది కానీ ఈరోజు కొరకు అతనిపై చర్యలు గాని హ్యాండ్ పంప్ బాగు చేసింది లేదు అని మధు రాజు మాట్లాడినారు తక్షణమే వారిపై తగు చర్యలు తీసుకోకపోతే చిన్నంబావి చివరస్తా లో ధర్నా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మధు రాజు కుర్మయ్య ఉగ్ర నరసింహ ఉన్నారు.అధికారుల విచారణ: పై విషయంపై విలేకరులు ఎంపీడీవో ను సంప్రదించగా ఎంపీడీవో మాట్లాడుతూ వినతి పత్రం ఇచ్చిన విషయం వాస్తవమే మేము గ్రామానికి వెళ్లి తనిఖీచేయగా నిజంగానే బోరును స్వాధీనం చేసుకున్నారని మూడు నాలుగు రోజులలో అతనిపై చర్యలు తీసుకొని హ్యాండ్ పంపు ఇంతకుముందు లాగే బాగు చేసి ఇస్తామని ఎంపీడీవో చెప్పారు.

# ప్రజావాణికి 41 ఫిర్యాదులు








గద్వాల ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 41ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,ఆర్డీఓ శ్రీనివాసరావు,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





-కోస్గి రోడ్డు వెడల్పు పనులపై తహసీల్దార్ మున్సిపల్ అధికారులతో సమావేశంలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:

రోడ్డు వెడల్పు పనులలో గృహ యజమానులకు నష్టం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో కోస్గి రోడ్డు వెడల్పు పనులపై తహసీల్దార్ మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సయ్యద్ పహాడ్ ధర్గా నుండి రామాలయం వరకు స్ట్రక్చర్స్ 139 మొత్తం 228 ఉన్నాయని తెలిపారు. కరెక్షన్ నేమ్ మిస్సింగ్ వాటిపై ఫారం బి రెండు ఇవ్వాలని తెలిపారు.మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలం ,ఈ. ఈ. దేశ్య నాయక్ ఈ.మహబూబ్నగర్,శ్రీధర్ రెడ్డి వికారాబాద్,ఆర్డీవో రామచంద్ర, తహసీల్దార్ బక్క శ్రీనివాస్,మున్సిపల్ కమీషనర్ నాగరాజ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహనికి ప్రోత్సాహక బహుమతి:జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 10 (ప్రజావవితి ప్రతినిధి):

సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో తమ ఛాంబర్ నందు ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతిని మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.గద్వాల పట్టణానికి చెందిన శ్రీమతి లక్ష్మీ (వైఫ్ ఆఫ్ సూర్య ప్రకాష్)ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్నందుకు,ప్రభుత్వ స్కీమ్ ద్వారా రూ. 2,50,000 ప్రోత్సాహక బహుమతిగా మంజూరైనట్లు తెలిపారు.ఈ మొత్తాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్డ్ డిపాజిట్ రూపంలో జంటకు బాండ్ను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి





**– అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**

స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనే కాంగ్రెస్ పార్టీ పూర్తి దృష్టి సారిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లకు డ్రైనేజీల నిర్మాణాలకు బీటి రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సూరాయిపల్లి గ్రామంలో సి ఆర్ ఆర్, ఎస్సీ పి నిధులు 5 లక్షల వ్యయంతో కలిసి సీసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉప్పరపల్లి నుంచి మంగంపల్లి గ్రామానికి రూ.2 కోట్ల 53 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సి ఆర్ ఆర్, ఎస్సీ పి నిధుల నుంచి ఎస్సీ కాలనీలో 10 లక్షలు, సోలిపురం గ్రామంలో 15 లక్షలు, రుక్కనపల్లి గ్రామంలో 5 లక్షలు, ఆగారం గ్రామంలో 5 లక్షలు, కమలుద్దీన్ పురం గ్రామంలో 30 లక్షలు, వెంకటం పల్లి గ్రామంలో 20 లక్షలు, ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో 30 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఎస్డిఎఫ్ నిధులు 2 లక్షల 50 వేలతో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నర్వ మండలం ఫిబ్రవరి - 10 ( ప్రజా జ్యోతి )**



నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దహాజరయ్యారు.ఈ సందర్బంగా నర్వ,మరికల్ మండల్లాల్లోని రాయికోడ్,పాతర్చేడు,లంకాల, యాంకి,జక్కన్న పల్లి,జిన్నారం,కమ్మనూర్,ఎక్లాస్ పూర్,చిత్తనూర్ తదితర గ్రామాల్లోని 55 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు,25 మంది కి సి ఎమ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం ఇమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టి నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్,జిల్లా నాయకులు కృష్ణ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,శరనప్ప,పుల్లరి రాయికోడ్ ఆనంద్,ఎం రవీందర్ రెడ్డి, ఎన్ వివేక వర్ధన్ రెడ్డి,రెవెన్యు సిబ్బంది,అశోక్ గౌడ్, మహేష్ గౌడ్,సంజీవ రెడ్డి,రవి,రాము, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన బీటీఎం సేవా ఫౌండేషన్



**(ప్రజా జ్యోతి) ప్రతినిధికృష్ణ ఫిబ్రవరి 10**

ముదుమాల హైస్కూల్ విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలలో మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు ప్రత్యేక ఐడెంటిటీ ఉండాలనే ఉద్దేశ్యంతో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు దాదాపు 46 క్రీడా దుస్తులను %దీవీ% సేవ ఫౌండేషన్ అధినేత బి తిమ్మయ్య, హైస్కూల్ ఇంచర్జీ ప్రధానోపాధ్యాయులు కుర్మన్న, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పీఈటీ మీనా కుమారి, ఉపాధ్యాయులు జి రమేష్, మాధవి, తిమ్మప్ప, కలిమొద్దిన్, ఫౌండేషన్ సభ్యులు, యండి సోఫీ, తిమ్మప్ప, వెంకటేష్ గౌడ్, రవి కుమార్ గౌడ్, పరశురామ్, గౌస్, ప్రశాంత్ తదితరులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా విద్యార్థులు చదవుతో పాటు ఆటలలో చక్కగా రాణించి పాఠశాలకు, గ్రామినికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు మరియు విద్యార్థులు BTM సేవ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువకుడి అదృశ్యం



**జడ్చర్ల ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలో యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన బ్యాగరి నవీన్ కుమార్ అనే 21 సంవత్సరాల యువకుడు ఈనెల 8వ తేది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి వారు ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి ఎక్కడికో పోయాడని ఆ యువకుడి తల్లి అనసూయ మంగళవారం నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బైక్ మెకానిక్ గా పని చేసే నవీన్ కుమార్ పని మానివేసి గత కొంతకాలంగా ఇంట్లోనే ఉండేవాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నవీన్ కుమార్ అదృశ్యమైన నాటి నుండి తమకు తెలిసిన వారందరి ఇళ్లల్లో వాకబు చేసినా ఆయన ఆచూకీ లభించలేదని ఆమె తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి యువకుడి తల్లి అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఎం.విక్రం తెలిపారు.

# మానవత్వం చాటుకున్న టీఎన్జీవో ప్రతినిధులు





**-అటవీ ఉత్పత్తి సేకరణకు వెళ్లిన నిమ్మల శంకర్ జాడ ఎక్కడ..?**

**-భర్త బ్రతికి ఉన్నట్టా లేనట్టా**

**-భార్య లక్ష్మమ్మ ఆవేదన**

**-కొడుకు బెంగాతో తల్లి నిమ్మల ఈదమ్మ మృతి**

**-ఐదు మంది పిల్లల పోషణ భారమైంది**

**-ఉన్నత అధికారులు లేక దాతలు సహకరించాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం లోని లోతట్టు ప్రాంతమైన ఎర్ర పెంట గ్రామంలో అటవీ ఉత్పత్తులు సేకరిస్తూ, జీవనం కొనసాగుస్తున్న నిమ్మల శంకర్ భార్య లక్ష్మమ్మ గత నాలుగు నెలల క్రితం అటవీ ఉత్పత్తుల సేకరణకు లోతట్టు ప్రాంతంలో వెళ్లి నిమ్మల శంకర్ అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది, ఇదిలా ఉండగా ఫారెస్ట్ అధికారులు పోలీసులు నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టిన నేటికీ నిమ్మల శంకర్ జాడ ఒసే లేకుండా పోయింది. ఇంతకీ శంకర్ బ్రతకి ఉన్నట్టా లేనట్టా కూర మృగాలు తిన్నట్టా ఇంతకీ నల్లమల్ల ఫారెస్ట్ లో ఏం జరుగుతుంది అని పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నేటికీ ఎలాంటి జాడగాని దుస్తులు గాని కళేబారాలు కానీ దొరకగా ప్రశ్నార్థకంగా మారిన మిస్సింగ్ మిస్టరీ సంఘటన. దీంతో శంకర్ తల్లి ఈదమ్మ కొడుకు ఉన్నాడా లేడా బెంగతో గుండె పగిలి మృతి చెందిన విషయం విధితమే.లిభర్త బ్రతికి ఉన్నట్టా.. లేనట్ట భార్య లక్ష్మమ్మ ఆవేదన: గత నాలుగు నెలలుగా ఎర్రపెంట లోతట్టు అటవీ ప్రాంతంలో జీవన ఉపాధిలో భాగంగా ఎర్ర పెంట సమీప అటవీలో అటవీ ఉత్పత్తులు సేకరించడానికి వెళ్లిన తమ భర్త నిమ్మల శంకర్ ఆ దృశ్యమై నప్పుడు ఫారెస్ట్ అధికారులు పోలీసు యంత్రాంగం లోతట్టు ప్రాంతం లో అను అణువు గాలించిన భర్త ఆచూకీ దొరకలేదని, నేటికి నాలుగు ఐదు నెలల గడుస్తున్న సంబంధిత ఫారెస్ట్ అధికారులు గానీ ప్రభుత్వ ఉన్నత అధికారులు గానీ మమ్మల్ని పట్టించుకోవడంలేదని భార్య లక్ష్మమ్మ ఆవేదన..! ఇంతకు నా భర్త బ్రతికి ఉన్నట్టా..? లేనట్టా..? తాళి ఉంచాల్నా తీసేయాల్నా.. అనే భావన ఆమె లోపల వ్యక్తం అవుతున్నది. భర్త తల్లి కూడా ఈ మధ్యకాలంలో మరణించడం ద్వారా తమకు పోషణ భారం అధికమైందని, ఐదు పిల్లలతో జీవనం ఇలా కొనసాగించాలని నేటికీ మాకు రేషన్ కార్డు కూడా లేదని చెంచు మహిళా రూధిస్తూ.. ప్రభుత్వపరంగా గాని లేదా దాతలపరంగా సహాయ సహకారాలు అందించి మమ్మల్ని ఆదుకోవాలని చెంచు మహిళా రోధిస్తూ వేడుకుంటుంది మానవత్వం చాటుకున్న టీఎన్జీవో ప్రతినిధుల అధ్యక్షుడు రాములు నాయక్: లింగాల మండలం ఎర్ర పెంట గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ భార్య లక్ష్మమ్మ భర్త అటవీ ఉత్పత్తులు సేకరణకు వెళ్లి మిస్సింగ్ అయి ఐదు మాసాలు గడుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఆచూకీ దొరక ఒంటరిగా 5 మంది సంతానంతో జీవనం భారమైన సంగతి పలు కథనాలతో తెలుసుకున్న అచ్చంపేట నియోజకవర్గంలోని టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు రాములు నాయక్ బృందం లింగాల మండలంలోని ఎర్ర పెంట గ్రామానికి చేరుకొని, నిస్సాయ స్థితిలో ఉన్న చెంచు మహిళా లక్ష్మమ్మకు భరోసాగా మేమున్నామని సంవత్సరం పాటు నిత్యవసర సరుకులు అందించడం జరిగిందని టీఎన్జీఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇలాంటి అభాగ్యురాలైన కుటుంబాలకు దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేసి చేయూత నిస్తే ఆ కుటుంబం సమాజంలో నిలబడుతుంది. దాతలు ఆలోచించి ఎక్కడెక్కడో లక్షల విరాళాలు అందజేస్తుంటారు.. ఇలాంటి నిస్సయ స్థితిలో ఉన్న కుటుంబాలకు సాయం చేస్తే బాగుంటుంది..! మానవసేవయే మాధవ సేవ అనే సంకల్పంతో ఈ చెంచు కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి మానవత్వం చాటుకొని ఆదుకోవాలని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అధ్యక్షులు ఎన్ రాములు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు లక్ష్మణ్, పబ్లిక్ సెక్రటరీ ఆంజనేయులు, భాస్కర్, కృష్ణ బీట్ ఆఫీసర్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్కర్నూల్, ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామం నుండి భాగ్యనగర్ కాలనీ వరకు నూతనంగా మంజూరు చేసిన బీటీ రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రహదారి సమస్యలు తన దృష్టికి రావడం జరిగిందని,ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు కోటి రూపాయల నిధులతో నూతనంగాదనిర్మించే రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ తో పాటు నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## రైతు నిరసన దీక్ష సభకు తరలిన నాయకులు



**నర్వ మండలం ఫిబ్రవరి - 10 ( ప్రజా జ్యోతి )**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్,మాజి మంత్రి కెటీఆర్ అధ్వర్యంలో కొడంగల్ గడ్డపైన నిర్వహించిన రైతు నిరసన దీక్ష సభకు నర్వ మండలము నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరి వెళ్లారు.మక్తల్ నియొజకవర్గ మాజీ ఎమ్మెల్యె చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మాండలాల, గ్రామాల నుండి బారీ సంఖ్య లో నర్వ మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.

# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి



**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహొూత్సవం, జాతర



ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, అంతిరెడ్డి, బిక్షపతి, రామచందర్, జంగారెడ్డి, గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ ఎజెండా

**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)**

ఎమ్మెల్యే శ్రీ వివేకానంద్ పెట్‌బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజల సమస్యల పరిష్కారం తన మొదటి ప్రాధాన్యత అని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని సమగ్రంగా పరిశీలించి, తగిన వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు ఇస్తున్నాం” అని తెలిపారు. పలు సమస్యలు, ముఖ్యంగా నీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, విద్యుత్ సమస్యలు, డ్రైనేజ్ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఆయా శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, ప్రజలకు తగిన సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నియామక ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



**- హెచ్ఆర్ రంగంలో ఏఐ ఆధారిత జెడ్ఇంటర్వ్యూఏఐ ఆవిష్కరణ**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**

నియామక ప్రక్రియలో ఉన్న సమస్యలను అధిగమించడమే లక్ష్యంగా రిక్తం గ్రూప్ తన అధునాతన జెడ్ఇంటర్వ్యూఏఐ ను ఆవిష్కరించింది. ఈ నూతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ ఆటోమేటెడ్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ నియామక ప్రక్రియను సరికొత్తగా మార్చనుంది. ఇది హెచ్ఆర్ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఆజ్యం పోయనుంది. ఈ మేరకు బంజారా హిల్స్ తాజ్ దక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్ఇంటర్వ్యూఏఐ వ్యవస్థాపకుడు, సీఈవో (రిక్తం టెక్నాలజీ కన్సల్టింగ్‌లో డైరెక్టర్) సిద్ధరామ్ శింగశెట్టి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సును ఉపయోగించి టాలెంట్ హైరింగ్‌ను సులభతరం చేస్తున్నామని చెప్పారు. దీని ద్వారా సంస్థలు సమయాన్ని,వనరులను ఆదా చేసుకోవచ్చని తెలిపారు. పదిహేనేళ్ళుగా రిక్తమ్ టెక్నాలజీ కన్సల్టింగ్ ప్రపంచవ్యాప్తంగా టయోటా, నైకి,గూగుల్, ప్రాక్టర్ గాంబుల్ వంటి ప్రముఖ కంపెనీలకు కన్సల్టింగ్ సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం నియామక ప్రక్రియలో వేగం, కచ్చితత్వం, సమానత్వం చాలా అవసరం అన్నారు. సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం ఇప్పటికీ సమస్యగా ఉందన్నారు. అనువైన అభ్యర్థుల కోసం విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని పేర్కొన్నారు.



జెడ్ఇంటర్వ్యూఏఐ ఈ సమస్యలను ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల ద్వారా పరిష్కరిస్తుందని తెలిపారు. ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ జాప్యాలు తొలగించడం, పక్షపాత రహిత మూల్యాంకనం, డేటా ఆధారిత విశ్లేషణలతో సమర్థవంతమైన అభ్యర్థులను ఎంపిక చేసుకోవచ్చన్నారు. సంప్రదాయ నియామక ప్రక్రియకు కొత్త అర్థాన్ని ఇస్తూ.. సమర్థవంతమైన, వినూత్నమైన పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. మా లక్ష్యం సంస్థలకు సరైన ప్రతిభను గుర్తించడంపై దృష్టి పెట్టడమేనన్నారు. మా ఏఐ అవతార్లు సమయ పరిమిత ఇంటర్వ్యూలను నిర్వహిస్తాయని తెలిపారు. జూన్ 2024లో సాఫ్ట్ లాంచ్ పైలట్ గా ప్రారంభమైన జెడ్ఇంటర్వ్యూఏఐ కొన్ని నెలల్లోనే వేగంగా విస్తరించిందన్నారు. ప్రతి నెలా వేలాది ఏఐ ఇంటర్వ్యూలను నిర్వహించే స్థాయికి చేరుకుందన్నారు. ఈ అభివృద్ధి ఆధునిక నియామక సమస్యలను పరిష్కరించడంలో ప్లాట్‌ఫామ్ ప్రాముఖ్యతను రుజువు చేస్తుందన్నారు. ఈ ఉత్పత్తికి రిక్తం ఇప్పటికే 200,000 డాలర్ల సీడ్ ఫండింగ్ పొందిందన్నారు. దీని ద్వారా సంస్థ అభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాదిని పడిందన్నారు. వ్యవసాయ రంగంలో ప్రొఫెషనల్ పెట్టుబడిదారులను ఆకర్షించి మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన నియోజకవర్గ ప్రజలు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు డివిజన్లలోని కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పలు శుభకార్యాలకు మరియు కల్యాణ పత్రికలు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరిన నియోజకవర్గ ప్రజలు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-ఫాస్ట్ ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ కుమార్**





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను ఆయన తనఖీ నిర్వహించి ఫాస్ట్ ఫుడ్ లో కలర్స్ వాడుతున్నారని గుర్తించి వాటిని పారాబోసి,నోటీసులు జారీ చేసి,శాంపిల్స్ సేకరించి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు చేసారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు హోటల్ యాజమానులు ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించకపోతె కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై పార్టీలకతీతంగా ఫిర్యాదు..



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)**

సర్వేనెంబర్ 233/21, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలో శ్రీ సాయినాథ్ కాలనీ శివాలయం పక్కనే ప్రభుత్వ భూమి 1,100 గజాల ప్రభుత్వ స్థలాన్ని నిన్న ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసుకుంటున్న నేపథ్యంలో ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినా సరైన విధంగా స్పందించకపోవడంపై ఫిర్యాదు చేయడంమే కాకుండా, ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణం కూల్చివేసి కబ్జాదారుడు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పార్టీలకతీతంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీల గోపాల్ రెడ్డి మరియు బీజేపీ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు కలిసి కలెక్టర్ , మరియు అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది..అదే విధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ డంపింగ్ యార్డ్ మరియు ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్ స్థలాలు,మరియు కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. అదే విధంగా ప్రజాప్రతినిధులు,నాయకులు కార్పొరేషన్ పరిధిలో భూ కబ్జాలకు గురి కాకుండా పార్టీలకతీతంగా ఆయా పార్టీల నాయకులు కలిసి ముందుకు రావాలని మాజీ మేయర్ తెలియజేశారు.

## రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టీ ఫుడ్ ఫెయిర్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం,హెచ్ఏయల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రిచ్ మైండ్స్ ఎలిమెంటరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెస్టీ ఫుడ్ ఫెయిర్ లో పాల్గొన్నారు..అనంతరం విద్యార్థులు వండిన రుచికరమైన వంటలు తిని కూన శ్రీశైలం గౌడ్ ఆనందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ముందుగా రుచికరమైన పదార్థాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు.. విద్యతో పాటు సమసమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తిత్వం కూడ అలవర్చుకోవాలన్నారు.. నైతిక విలువలు,నైపుణ్య అభివృద్ధి పెంపొందించే అంశాలపై దృష్టి సాధించాలన్నారు..పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహమ్మద్ మెహబూబ్ అలీ, అకాడమిక్ డైరెక్టర్ మహమ్మద్ బిలాల్, ప్రిన్సిపల్ మంజుల సురేఖ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బేగ్, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 38వ జాతీయ క్రీడల భాగస్వామిగా క్లియర్ ప్రీమియం వాటర్



**ముషీరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

గత నెల 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడలకు క్లియర్ ప్రీమియం వాటర్ ను అధికారిక భాగస్వామిగా నియమించారని క్లియర్ ప్రీమియం వాటర్ ఫౌండర్, సీఈఓ నయన్ షా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ డెహ్రాడూన్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ క్రీడలను ప్రారంభించినట్లు తెలిపారు. ఉత్తరాఖండ్ క్రీడా మంత్రి రేఖా ఆర్య, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పిటి ఉష తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు. పర్యావరణ సుస్థిరత దిశగా ఒక మార్గదర్శక చర్యగా, క్లియర్ ప్రీమియం వాటర్ ఈ ఈవెంట్ కోసం భారత దేశపు మొదటి 100 శాతం ఆర్పిఇటి బాటిల్ శ్రేణిని ప్రవేశపెట్టిందన్నారు. ఈ చౌరవ గేమ్స్ యొక్క 'గ్రీన్ గేమ్స్' నినాదానికి అనుగుణంగా ఉంటుందన్నారు. పర్యావరణ అనుకూల పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి





**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటిసి ,జెడ్ పిటిసి, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ , ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ లు మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని అన్నారు .ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు , పి ఓ లకు ,ఏ పి ఓ లకు మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇవ్వడం జరుకుతున్నదని , శిక్షణ లో నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు . ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 11 తేదీన ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు జహీరాబాద్ , నారాయణఖేడ్ , సంగారెడ్డి డివిజన్లలోనూ, 12,13 తేదీలలో పి ఓ లకు ,ఏ పి ఓ లకు ఆయా మండల ప్రధాన కార్యాలయాలలోను , 15 తేదీన ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణకార్యక్రమం ఉంటుందని తెలిపారు .అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు . ఈ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , ట్రైనీ కల్లెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా , ఎన్నికల నోడల్ అధికారులు , రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు .




# కన్నుల పండుగ గా రాములోరి కల్యాణం



**-అంగరంగ వైభవంగా సీతారాముల వారి కల్యాణ మహోత్సవం**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**

రాములోరి కి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దంపతులు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దంపతులు, చంద్రశేఖర్ దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలోపునర్వసు నక్షత్రం సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణం మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి వారికి కుటుంబ సభ్యులతో కలిసి అందచేసి కల్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ. వారి సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, సురేష్ బాబు, అరుణ కుమారి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు,మంజల రఘునాథ్ రెడ్డి, భక్తులు,నాయకులు ,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సీతారాముల కల్యాణం మహోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని సీతారాముల వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని,స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుంది అని, పునర్వసు నక్షత్రం సందర్భంగా రాములోరి కల్యాణం కనుల పండుగగా,అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకున్నా అడిగేవారేరి....?






**-నిబంధనలు పాటించకపోయినా పట్టించుకోని అధికారులు**

**-అక్రమ నిర్మాణాల పై సొమ్ము చేసుకుంటున్న పంచాయతీ అధికారులు**

**శామీర్ పేట్, ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి)**

మండలంలో అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు సాగిస్తున్నారు. అనుమతి లేని గెస్ట్ హౌస్ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇటీవల అడ్డగోలు నిర్మాణాలు పెరిగిపోతున్నా అధికారులు పట్టిపట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారులకు మామ్మూళ్లు సమర్పిస్తే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి.దీంతో పన్ను రూపంలో గ్రామ పంచాయతీకి రావలసిన ఆదాయానికి గండి పడుతోంది. గ్రామ,మండల అధికారులకు మామ్మూళ్లు ఇవ్వడం వల్లే వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లిలోని సర్వే నంబర్ 4/c/n/n/1/2లో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. మూడు నెలలుగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తి చేసుకొని యదేచ్ఛగా ప్రారంభించారు. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని, గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను పొందిన తదుపరి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కానీ అవేవి తనకు పట్టనట్లు నిర్మాణదారులు యదేచ్ఛగా గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. మూడు నెలలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించారు. మండల అధికారులకు అక్రమ నిర్మాణానాల పై సమాచారం ఇచ్చినా పెద్దగా స్పందన లేదు. క్షేత్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన సదరు అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారం తీసుకెళ్లకపోవడం గమనార్హం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణంపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నోటీసులకే పరిమితం.. చర్యలు శూన్యం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతి లేని గెస్ట్ హౌస్ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. కేవలం నోటీసులకే అధికారులు పరిమితమవుతున్నారు. చర్యలు తీసుకోకుండా మీన మేషాలు లెక్కిస్తున్నారు. నోటీసులు ఇచ్చాము....మా పని అయిపోయింది అన్నట్లు పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం గురించి ఫిర్యాదు చేశామని వారు పట్టించుకోవడం లేదంటూ తప్పును జిల్లా అధికారులపై నెడుతున్నారు.

## రంగరాజన్ ,సౌందరరాజన్ కుటుంబ పరిస్థితి ఇలా ఉంటే ? రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలి





**-దాడి ఎవరూ చేసిన ఉపేక్షించవద్దు**

**-దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**-రంగరాజన్ ను పరామర్శించిన కేటీఆర్**


**మొయినాబాద్ రూరల్, ఫిబ్రవరి10(ప్రజా జ్యోతి):**

చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకుడు సీఎస్. రంగా రజన్ దాడి ఎవరు చేసినా ఏ పేరిట చేసిన ఏ ఎజెండాతో. చేసిన ఉపేక్షించకూడదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ శుక్రవారం రామరాజ్యం ఏర్పాటు కోసం కృషి చేయాలని వీర రాఘవరెడ్డి తన సిబ్బందితో కలిసి దాడి చేసిన సంగతి తెలిసిందే. సోమవారం కేటీఆర్ ఆలయానికి వచ్చి ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎంవి సౌందరరాజన్, ఆలయ ప్రదాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ పరామర్శించారు. ఈ సందర్భంగా దాడికి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రంగరాజన్ పూర్తి వివరాలు ఆయనకు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అర్చకుడు సీఎస్. రంగరాజన్ దాడి ఎవరు చేసినా ఏ పేరిట చేసిన ఏ ఎజెండాతో చేసిన ఉపేక్షించకూడదని సూచించారు. దాడి చేసిన వారిపై చట్టపరంగా శిక్షించాలని కోరారు. దైవసేవాలో నిమగ్నమయ్యే రంగరాజన్, సౌందరరాజన్ కుటుంబ పరిస్థితి ఈ విధంగా ఉందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదోగతి పాలైందని ఆరోపించారు. చిలుకూరు. బాలాజీకి ప్రపంచవ్యాప్తంగా లక్షాలాది మంది భక్తులు ఉన్నారని స్వామివారిసేవాలో ఉండే రంగరాజన్ కుటంబానికి అవమానం జరిగిదంటే స్వామివారిని అవమానించినట్టేనని, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగరాజన్ వెంట తమందరం ఉంటామని హామినిచ్చారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, బాల్క సుమన్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్లోళ్ల కార్తీకరెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, ముదిగొండ మంజుల రవియాదవ్. స్వప్న సతీష్, తదితరులు ఉన్నారు.

## 'స్పోర్ట్స్ డేటా గేమ్థాన్'ను ప్రారంభించిన ఎఫ్ఐఎఫ్ఎస్

**-భారతదేశ ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ల కోసం 'స్పోర్ట్స్ ఏఐ ఛాలెంజ్'**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**




స్పోర్ట్స్ టెక్లో భారత దేశాన్ని గ్లోబల్ హబ్గా మార్చాలనే లక్ష్యంతో ఫెడరేషన్ ఆఫ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్(ఎఫ్ఐఎఫ్ఎస్) ఆధ్వర్యంలో డ్రీమ్11 సమర్పనలో స్పోర్ట్స్ ఏఐ ఛాలెంజ్ 'స్పోర్ట్స్ డేటా గేమ్థాన్'ను ప్రారంభించినట్లు ఎఫ్ఐఎఫ్ఎస్ డైరెక్టర్ జనరల్ జాయ్ భట్టాచార్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ అధునాతన సాంకేతిక పోటీ డేటాను సమగ్ర పరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను క్రీడలకు ఉపయోగించు కోవడానికి నూతన మార్గాలను అన్వేషించే దిశగా అడుగులేస్తుందన్నారు. ఈ గేమ్థాన్లో ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ల నుండి విద్యార్థి జట్లు పాల్గొంటాయన్నారు. 'స్పోర్ట్స్ డేటా గేమ్థాన్' అనేది ఆవిష్కరణకు ప్రోత్సాహక వేదికగా మారడంతో పాటు భారతదేశాన్ని స్పోర్ట్స్ టెక్నాలజీలో ప్రపంచ నేతగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లన్నుందని పేర్కొన్నారు. ఈ తరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ అనలిటిక్స్ రంగంలో యువ ప్రతిభను పెంపొందించడంతో గేమ్థాన్ అభిమానుల భాగస్వామ్యాన్ని పునర్నిర్వచించడానికి అత్యాధునిక సాంకేతికత, డిజిటల్ కంటెంట్ అనుసంధానం చేసే విశిష్టమైన వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు. ఇతర పూర్తి వివరాలకు వెబ్ సైట్ https://fifsgameathon.in లో సందర్శించాలన్నారు.

## కాంప్రెసర్ ఆపరేషన్లో ఎల్గి విప్లవాత్మక మార్పులు




**ముషీరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

కంప్రెస్డ్ ఎయిర్ నమ్మదగినతత్వం, ఎనర్జీ ఖర్చులు, వేరియబుల్ ఫ్లోలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేసినట్లు ఎల్గి టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ వేణు మాధవ్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఎయిర్ కంప్రెషన్లో గణనీయమైన పురోగతిగా, ప్రపంచంలో అగ్రగామి ఎయిర్-కాంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఎల్గీ ఎక్విప్మెంట్స్ తన వినూత్న కంప్రెస్డ్ ఎయిర్ స్టెబిలైజేషన్ టెక్నాలజీను ప్రకటించినట్లు తెలిపారు. స్టెబిలైజర్ సిస్టమ్ డైనమిక్ ఎయిర్ డిమాండ్ ఉన్న ప్లాంట్లలో కాంప్రెసర్ ఆపరేషన్ను విప్లవాత్మకంగా మార్చేందుకు రూపొందించ బడిందన్నారు. స్టెబిలైజర్ సిస్టమ్ ప్రిసిషన్-ఎంజినీర్డ్ ప్రోగ్రెసివ్, ఆన్-ఆఫ్ వాల్వ్లు ఉపయోగించి అధిక సామర్థ్యాన్ని నియంత్రిత రీసర్క్యులేషన్ ద్వారా బ్యాలెన్స్ చేయడం ద్వారా వ్యవస్థ నమ్మదగినతత్వాన్ని పెంచుతుందన్నారు.

# ఇద్దరు యువతులను ఢీ కొట్టిన రెడీమిక్స్ లారీ......




**శామీర్ పేట్, ఫిబ్రవరి 10,(ప్రజాజ్యోతి)**

ఇద్దరు యువతులను రెడీ మిక్స్ లారీ ఢీ కొట్టిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అంతాయిపల్లి గ్రామానికి చెందిన కొరివి గాయత్రి (24), కొరివి భవాని (19) లు ఇద్దరు కలిసి తిరుమలగిరిలో పనిచేయడానికి వెళుతుండగా బిట్స్ పిలాని జంక్షన్ (వెదురు వనం) వద్ద బస్సు కోసం వేచి ఉండగా కీసర నుండి రెడీ మిక్స్ లారీ ఎదురుగా వస్తున్న కారు ను తప్పించబోయి కుడి వైపు ఢీకొని ఎడమ వైపు బస్ కోసం వేచి చూస్తున్న కొరివి భవాని,కొరివి గాయత్రిల పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కొరివి భవాని, కొరివి గాయత్రి లకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ఇట్టి విషయమై శామీర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, గూడెపు నాగరాజు, సాదు ప్రతాప్ రెడ్డి, సునీల్ యాదవ్, శివ చౌదరి గొట్టిముక్కల భాస్కర్ రావు పాల్గొన్నారు.

# రాబోవు కాలం లో మున్నూరు కాపులు రాజ్యాధికార సాధనలో కిలకమౌతారు.

**-మున్నూరు కాపుల కీలక సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్. తీన్మార్ మల్లన్న వద్దిరాజు రవిచంద్ర..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్.10.(ప్రజా జ్యోతి).**




రాబోవు కాలంలో రాజ్యాధికార సాధనలో మున్నూరు కాపులు కీలకంగా వ్యవహరిస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ " ప్రాంతంలోని డైమండ్ పాయింట్ చౌరస్తా వద్ద ఉన్న వి హెచ్ ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి కులగణన ఫలితాల లో కాపులకు జరిగిన తప్పిదాలు' పేరిట మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ రాష్ట్రస్థాయి మున్నూరు కాపు కులస్తుల అత్యవసర సమావేశము రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర. రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య. గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు అధ్యక్షులు %తీజ% మహేందర్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండి సంజయ్. %Mlc తీన్మార్ మల్లన్న. డాక్టర్ లక్ష్మణ్ మాజీ మంత్రి గంగుల కమలాకర్. మాజీ మంత్రి జోగు రామన్న. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భాజపా తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేల గెలుపుకు మున్నూరు కాపులు ప్రధాన పాత్రను పోషించారని తెలిపారు. ఎప్పటికప్పుడు ఏ పార్టీ గెలుపుకైనా మున్నూరు కాపు ఓటర్లే కీలకంగా మారనున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకునే అధికార కాంగ్రెస్ పార్టీ కులగణన లో మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించిందని ఆరోపించారు. అందుకే మున్నూరు కాపు కులస్తులు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన కులగణలో పది లక్షల మంది మున్నూరు కాపు కులస్తులను తక్కువగా చూపించారు అని అన్నారు నాలుగు కోట్ల 20 లక్షల మంది ఉంటే రెండు కోట్ల 20 లక్షల మంది బీసీలు ఉన్నారని 40 లక్షల మున్నూరు కాపు కులస్తులు ఉంటారాని అన్నారు గత ప్రభుత్వంలో పదిమంది ఎమ్మెల్యేలు ఉంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు మంత్రి పదవి ఇవ్వకుండా కాపులను అణగ దొక్కుతున్నారని ఆరోపించారు. అందరు ఐక్యంగా ఉండి సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో 10 లక్షల మంది తో భారీ బహిరంగ సభ తో మున్నూరు కాపుల సత్తా చాటుకోవాలని పిలుపునిచ్చారు. . అప్పుడు అన్ని పార్టీలు మున్నూరు కాపులకు టిక్కెట్లను ఇచ్చేందుకు ముందు కొస్తాయని అన్నారు. బహిరంగ సభను విజయవంతం చేయడానికి గ్రామ, మండల స్థాయిల్లో సమావేశాలను నిర్వహించాలని సూచించారు. సభ నిర్వహణకు కావాల్సిన అనుమతులు, ఇతరత్రా విషయాలలో వ్యక్తిగతం గాను తనవంతు పూర్తి సహకారాన్ని అందజేస్తానని బండి సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే పూర్తిగా తప్పులు తడకా అని మన మన సర్వే మనమే చేసుకుని మన సంఖ్యను అందరికీ తెలియజేద్దామని అన్నారు. అనంతరము రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికే ఇప్పటికే మున్నూరు కాపు కులం వెనుకబడి ఉందన్నారు. మున్నూరు కాపులలో ముందుగా ఐక్యత రావాలన్నారు .రాష్ట్రంలోని మున్నూరు కాపులు గ్రామాలలో ఉన్న ప్రతి కులస్తుని అవసరాన్ని కష్టాన్ని పట్టించుకునే కుల సంఘం అవసరం ఇప్పుడు ఉందన్నారు. దారిద్రరేఖకు అటు ఇటుగా ఉన్న వారిని సహాయం చేయాలన్నారు. 0.25 శాతం కూడా లేని వెలమలు రెడ్లు ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రులుగా పనిచేశారని మనలో సగం కూడా లేని రెడ్లు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్నారని మనరాజ్యాధికారన్ని మనం దకించుకోవాలి అంటే పకడ్బందీ వ్యూహం బలమైన సంఘ నిర్మాణం నిర్మించుకోవాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా వుండాలని అనారు.. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం వివిధ జిల్లాల ప్రెసిడెంట్లు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అనుమతులు రెండు... అదనపు అంతస్తులు మరో మూడు

**-హైకోర్టు ఆదేశాలను సైతం మిగతా చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
**-కార్పొరేటర్ కు ఒక న్యాయం... సామాన్య ప్రజలకు ఒక న్యాయమా..?**
**-జోనల్ కమిషనర్ తో యుగంధర్ రెడ్డి తీవ్ర వాగ్వివాదం**

**బాలానగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**






గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఒక 420 అని, గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు తీసుకుని అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తులు అక్రమంగా నిర్మించి కోర్టుకు అబద్దం చెప్పాడని, తక్షణమే చర్యలు చేపట్టి కూల్చివేతలు చేపట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను లిఖిత పూర్వకంగా కోరారు. కేవలం రెండు అంతస్తులు కట్టుకుంటే కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేధిస్తున్నారని కింది కోర్టుకు అబద్దాలు చెప్పిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ తో కాంగ్రెస్ నేతలతో జోనల్ కమిషనర్ ను కలిశారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమ ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నా కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, రాజ్యాంగం అందరికీ ఒక్కటేనని, కార్పొరేటర్ కు వేరే రాజ్యాంగం ఏదైనా ఉందా అని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఒక దశలో యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, మధు గౌడ్ లకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తన గొంతును గట్టిగా చేసి అరిచారు. కాంగ్రెస్ నేతలకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మధ్య తారాస్థాయిలో వాదోపవాదాలు జరగడంతో అధికారులు మధ్యలో కలుగజేసుకుని సర్ది చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 420 అని సంబోధించి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని ఉపేక్షించే పరిస్థితి లేదని, 420 ఆవుల రవీందర్ రెడ్డికి కూకట్ పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని తీవ్రంగా ఆగ్రహించారు. అధికారుల చేతగాని తనంతోనే హై కోర్టు ఆదేశాలు ఉన్నా కూడా జోనల్ కమిషనర్ కూల్చివేతలు చేపట్టకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ప్రశ్నించారు. యుగంధర్ రెడ్డి, మధు గౌడ్ లను శాంతించండి, కూర్చోండి అంటూ తన పక్కనే కూర్చో బెట్టుకుని సామరస్యంగా సమస్యను విన్నాడు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ చెప్పినట్లు యుగంధర్ రెడ్డి అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

# డ్యూయల్ ఎన్ఎఫ్ఓ లను ప్రారంభించిన యూనియన్ మ్యూచువల్ ఫండ్

**ఘట్కేసర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

యూనియన్ మ్యూచువల్ ఫండ్ రెండు కొత్త ఫండ్ ఆఫర్లను(ఎన్ఎఫ్ఓను) ప్రారంభించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. యూనియన్ గోల్డ్ ఈటీఎఫ్, యూనియన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్(ఎఫ్ఓఎఫ్) పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోలకు తగ్గట్టుగా నిర్మాణాత్మక, అనుకూలమైన రీతిలో బంగారం ఎక్స్పోజర్‌ను జోడించే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ రెండు ఫండులు ఫిబ్రవరి 10న ప్రారంభమై యూనియన్ గోల్డ్ ఈటిఎఫ్ ఫిబ్రవరి 17న, యూనియన్ గోల్డ్ ఈటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ ఫిబ్రవరి 24న ముగుస్తుందని కంపెనీ తెలిపింది. యూనియన్ గోల్డ్ ఈటిఎఫ్ అనేది దేశీయ బంగారం ధరను ప్రతిబింబించే ఓపెన్-ఎండ్ పథకం, కేటాయింపు జరిగిన ఐదు పని దినాలలోపు యూనిట్లు రెండు స్టాక్ ఎక్స్ఛేంజీలలో(ఎన్ఎస్ఈ, బిఎస్ఈ) జాబితా చేయబడతాయని, పెట్టుబడిదారులు వాటిని ఇతర స్టాక్‌ల మాదిరిగానే వర్తకం చేయడానికి వీలు కల్పిస్తుందని, యూనియన్ గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్(ఎఫ్ఓఎఫ్) అనేది ఓపెన్-ఎండ్ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీమ్, ఇది యూనియన్ గోల్డ్ ఇటిఎఫ్ యూనిట్లలో పెట్టుబడి పెడుతుందన్నారు. ఇది బంగారానికి పరోక్షంగా బహిర్గతం చేస్తుందని, ఒక సంవత్సరం లోపు యూనిట్లను రీడీమ్ చేస్తే ఈ పథకం ఒక శాతం నిష్క్రమణ లోడ్‌ను కలిగి ఉంటుందన్నారు. ఈ రెండు పథకాలను యూనియన్ ఎఎమ్‌సి ఫండ్ మేనేజర్ గా వినోద్ మాల్వియా వ్యవహరిస్తారని కంపెనీ పేర్కొంది. యూనియన్ ఎఎంసి ఫండ్ మేనేజర్ వినోద్ మాల్వియా మాట్లాడుతూ అన్ని మార్కెట్ చక్రాలలో ఏ ఆస్తి తరగతి స్థిరంగా మెరుగ్గా పనిచేయదని, రిస్క్‌ను నిర్వహించడానికి, రాబడిని ఆప్టిమైజ్ చేయడానికి వైవిధ్యీకరణ చాలా అవసరమని, చారిత్రాత్మకంగా, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణ కాలాల్లో పోర్ట్‌ఫోలియోలలో రిస్క్-సర్దుబాటు చేసిన రాబడిని పెంచడానికి బంగారం సహాయపడిందని అన్నారు. యూనియన్ ఏఎంసి సిఈఓ మధు నాయర్ మాట్లాడుతూ పెట్టుబడిదారులు వైవిధ్యభరితమైన పరిష్కారాల కోసం చూస్తున్న సమయంలో ఈఎన్ఎఫ్ఓ లు బంగారంపై పెట్టుబడి పథకాలు ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద బంగార వినియోగదారుగా ఉంది ఈ నిధులు బంగారు మార్కెట్‌లో పాల్గొనడానికి నిర్మాణాత్మక మార్గాన్ని అందిస్తాయని, దీర్ఘకాలిక వైవిధ్యీకరణ కోరుకునే పెట్టుబడిదారులకు ఈ ఎన్ఎఫ్ఓలు తగిన ఎంపిక అని అన్నారు.

# కొత్తపల్లిలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక





**యాచారం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**


కొత్తపల్లిలో గౌడ సంఘం నాయకుల సమక్షంలో గౌడ సంఘం నూతన సొసైటీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుల్లకుంట్ల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బైరు కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. గౌడ కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న సామాజిక సమానత్వం, బహుజన శ్రేయస్సు కోసం తన జీవితం అంకితం చేసిన గొప్ప యోధుడని అన్నారు. గౌడ కార్మికుల సమస్యల్ని గుర్తించి తద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా గౌడ కార్మికులకు వృత్తి పనిలో సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బైరు మల్లయ్య గౌడ్, గౌని సత్తయ్య గౌడ్, బైరు సాయిలు గౌడ్,బైరు శీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శక్తి వార్త పత్రిక లో వచ్చిన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నా

**-మొయినాబాద్ బిజెపి జిల్లా నాయకులు మామిడి మధుసూదన్ రెడ్డి**

**మొయినాబాద్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి)**

చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ గుర్తు తెలియని వ్యక్తులు రామరాజ్యం సైన్యం పేరుతో ఓ సంస్థను నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ లోనీ తూర్పుగోదావరి జిల్లా ఆనపర్తికి చెందిన వీర రాఘవరెడ్డి శుక్రవారం ఉదయం 20 మంది అనుచరులతో రంగరాజన్ ఇంట్లోకి బెదిరింపులతో దాడి చేశారు, ప్రజాశక్తి దినపత్రిక పేపర్ వచ్చిన వార్త దాడి చేసిన వ్యక్తులకు సంఘ పరివార్ తో ప్రజాశక్తి పేపర్ లో వచ్చినవార్త, అదేవిధంగా దాడి చేసిన వ్యక్తులకు వీర రాఘవరెడ్డి సంఘపరివార్ తో ఉన్న సంబంధం, నిరూపించకుంటే ఈ వార్త పత్రిక పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక చేస్తున్న బిజెపి జిల్లా నాయకులు మామిడి మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు,



చిలుకూరు ప్రధాన అర్చకునిపై

సంఘ్ పరివార్ దాడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మతతత్వ విషనాగు సొంత పిల్లలను కూడా చిదిమేస్తుందన్న సంగతి తెలిసిందే. దేశంలో మతోన్మాదంతో రెచ్చిపోతున్న సంఘ్ పరివార్ మూకలు తమపర అనే తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్‌పై సంఘ్ పరివార్ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు



# స్మశాన వాటికలలో పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలి

**-అధికారులకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న స్మశాన వాటిక పనులను సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దసోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో స్మశాన వాటిక లన్ని పరిశీలించాము అని, 60% శాతం పనులు పూర్తయ్యాయి, అన్ని స్మశాన వాటికల్లో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలని ఇంకా నిధులు కావాలంటే అంచనాలు తయారు చేసి నాకు అందజేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, యం. సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు ఎస్ .సి చిన్న రెడ్డి, ఈఈ గోవర్ధన్, శ్రీనివాస్, డిఈలు, ఎఈలు, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

**- పాల్గొన్న కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి దయానంద్**

**- కుమ్మరి సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు ఆడాల గణేష్**



**యాచారం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**

కొత్తపల్లి తక్కళ్ళపల్లి, వెంకటేశ్వర స్వామి గుట్ట వద్ద కొత్తపల్లి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, అమ్మవారి కళ్యాణం కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, కుమ్మరి సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, ఏవిజి ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. దేవాలయాల వల్లే ప్రజల్లో మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుందని అన్నారు. కొత్తపల్లి కుమ్మరి సంఘం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో వారి సహకారం ఐక్యత అభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి అందరి సహకారం ఆలయాన్ని నిర్మించడంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కట్టే కొమ్ముల నారాయణరెడ్డి సహకారం, తోడ్పాటు అభినందనీయమన్నారు. దేవాలయ నిర్మాణంలో గణేష్ దయానంద్ ఎంతగానో సహకారం అందజేశారని గ్రామ కుమ్మరి సంఘం నాయకులు వారిని కొనియాడారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులుగా దారెడ్డి వెంకట్ రెడ్డి

**నియామక పత్రం అందజేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మొయినాబాద్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటివరకు గత కొంత కాలంగా 14 నెలలుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉండడంతో బిఆర్ఎస్ నాయకులు చర్చించి చివరి క్షణంలో కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ దారెడ్డి వెంకటరెడ్డి, ఎంపిక చేశారు, సోమవారం ఉదయం హిమాయత్ నగర్ చౌరస్తాలో ఆయనకు పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేసిన, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన దారెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... నాకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీపే గెలుపొందిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో ఇవ్వడంలో విఫలమైందని, బిఆర్ఎస్ పార్టీ బలోపేతనానికి నిరంతరం కృషి చేస్తానని, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమితం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, శుభాకాంక్షలు తెలియజేసిన మొయినాబాద్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ,

# బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ ఆర్థిక ఫలితాలు విడుదల




ఘట్కేసర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) : బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రముఖ ప్రెసిషన్ ఇంజినీరింగ్, తయారీ కంపెనీ తన అన్-ఆడిటెడ్ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ఈనెల 7న జరిగిన బోర్డు సమావేశంలో గత డిసెంబర్ 31న ముగిసిన త్రైమాసికానికి ఆమోదించినట్లు బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమాన్ చందోక్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 73.91 శాతం వృద్ధి సాధించి, ఆపరేషన్ల నుండి ఆదాయం రూ. 2,557.83 మిలియన్ రూపాయలకు చేరిందన్నారు. ఇది రూ. 1,470.75 మిలియన్ రూపాయల నుండి పెరిగిందన్నారు. ప్రత్యేక ఇంజినీరింగ్ ఉత్పత్తుల కొరకు నిరంతర అభ్యాసం, డిమాండ్ పెరుగుదలకు కారణం అని అన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



కంగ్టి, ఫిబ్రవరి10 (ప్రజాజ్యోతి) కంగ్టి మండలంలోని మూర్కుంజల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి సోమవారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించారు. అనంతరం పలుగ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందించారు. చౌకన్ పల్లి గ్రామానికి చెందిన పెంటయ్యకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 28,500రూపాయలు, గాజులపాడ్ తాండకు చెందిన జాదవ్ సతీష్, లను 18,500 రూపాయల సిఎంఆర్ చెక్కులను అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లు సాయిలు, గంగారాం, నాయకులు మాణిక్ రెడ్డి, సాయ గౌడ్, సాయిరెడ్డి, బాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు ఈవినింగ్ స్నాక్స్ సరఫరా

-రవికుమార్ వారి తండ్రి చేతులమీదురుగా సరుకులు సరఫరా

-ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు




షాబాద్ ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి) షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో ని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు ఈవినింగ్ స్నాక్స్ కొరకు సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ బీద మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థుల బాగోగుల కోసం మా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుంది అని అన్నారు. విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఆచరింపు చేసుకొని మంచి ఫలితాలు సాధించినప్పుడే మేము చేసిన సహాయ సహకారాలకు ఫలితం ఉంటుందన్నారు. మన్మరి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు చాలా చురుకుగా ఉన్నారు వారికి సరియైన పదును పెట్టి చదివిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం బసప్ప మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ మన్మరి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఈవినింగ్ స్నాక్స్ కొరకు సరుకులు అందించిన రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంస్థ సహాయ సహకారాలు విద్యార్థిని విద్యార్థుల పట్ల ఎల్లవేళలా చూపించాలని అన్నారు. వారి సహాయ సహకారాలే విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం బాట వేస్తుందని అన్నారు. మన్మరి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థుల చదువు ఇంకాస్త మెరుగుపరచడానికి ఈవినింగ్ గంట అదనపుక్లాసులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈవినింగ్ క్లాస్ ల వలన విద్యార్థుల్లో చదువుల్లో కొంత మార్పు వచ్చిందని అన్నారు. ఫైనల్ ఎగ్జామ్స్ వరకు ఈ విధంగా కష్టపడితే మంచి ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాబిన్ వుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కిరణ్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నోటీసు బోర్డుల్లో తుది ఓటర్ల జాబితాల ప్రదర్శన



యాచారం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): మండల పరిధిలో సోమవారం అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల తుది జాబితాలను ఓటర్ల సౌకర్యార్థం నోటీసు బోర్డుల్లో ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2025 ఎన్నికల నేపథ్యంలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం తుది ఓటరు జాబితాలను ప్రదర్శనకు ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటర్లంతా జాబితాలో తమ వివరాలను సమగ్రంగా పరిశీలించుకోవాలని ఎంపీడీవో అన్నారు. ఓటర్లంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, కార్యాలయ సిబ్బందితోపాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఓటరు జాబితాలను ప్రదర్శించిన వారిలో ఉన్నారు.

# వైభవంగా శ్రీ గోదాదేవి పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



యాచారం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి): తక్కల్లపల్లి, కొత్తపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలసిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తజన సందోహం నడుమ కన్నుల పండువగ కొనసాగుతున్నాయి. సోమవారం శ్రీ గోదాదేవి పద్మావతి శ్రీ వెంకటేశ్వర కళ్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్న ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కట్టెకొమ్ముల నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు సురేందర్, ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నిర్మాణంలో భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి.

బాలానగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ నైపర్ క్యాంపస్‌లో బాలానగర్ ఉన్న భవనం వెనుక వైపు కొత్తగా నిర్మాణంలో ఉన్న భవనంలో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన నుపేంద్ర నిపానే (45) పరిశ్రమలో సెంట్రింగ్ పని చేస్తున్నాడు. సంజయ్ చౌక్, మెహందీవాడ, వారసోని, బాలాఘాట్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంతస్తు స్లాబ్ వర్క్‌లో పనిచేస్తుండగా, ప్రమాదవశాత్తు 3వ అంతస్తు నుండి 1వ అంతస్తు స్లాబ్‌పైకి పడిపోవడంతో తలపై గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## మాజీ మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన మండల బిఆర్ఎస్ నాయకులు



-కేటీఆర్ కు శాలువాతో సన్మానం చేసి ఘనస్వాగతం పలుకుతున్న యెన్కెపల్లి అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్



మొయినాబాద్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, చలో కొడంగల్ లో నిర్వహించిన ముఖ్య అతిథిగా వెళుతున్న టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు హిమాయత్ నగర్ చౌరస్తాలో యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు, కొడంగల్ వెళ్తుండగా హిమాయత్ నగర్ చౌరస్తాలో ఫ్లెక్సీలు, కటౌట్ లతో, పూలమాలలు, పుష్పగుచ్చాలతో, డప్పు చప్పులతో, మండల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కేటీఆర్ కి ఘన స్వాగతం పలికారు,యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, శాలువాతో కేటీఆర్ ను సన్మానించారు, హిమాయత్ నగర్ చౌరస్తా గులాబీమయం అయింది, కేటీఆర్ రాకతో బీజాపూర్ రహదారి రోడ్డు రెండు పక్కన గులాబీ నాయకులతో కార్యకర్తలతో కిక్కిరిస్తుంది, ఈ సందర్భంగా కేటీఆర్ చౌరస్తా లో ఉన్న విగ్రహాలకి నివాళులర్పించారు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బాల్క సుమన్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, ముదిగొండ మంజుల రవి యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు స్వప్న సతీష్, దారెడ్డి వెంకట్ రెడ్డి, రఫ్ బాయ్, అరవింద్ రజాక్ ,షాబాద్ ప్రవీణ్,యెన్కెపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, బిఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, సురేష్ యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, డప్పు కరంచంద్,మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్, రాకేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు,

# ఘనంగా 30వ వనభోజన కార్యక్రమం

-నిర్వహించిన జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం

జహీరాబాద్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )




పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 30వ వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు సురేష్ షెట్కర్ గారు మరియు బాల్కొండ మాజీ శాసన సభ్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ మరియు మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈ చంద్రశేఖర్ పాల్గొని వనభోజన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులు అందరూ ఐక్యమత్యంతో ఉంటూ జహీరాబాద్ పట్టణంలో అనేక రకాల స్వయం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడమే కాకుండా రాజకీయంగా ప్రతిసారి పురపాలక సంఘం ఎన్నికలలో ముగ్గురు నలుగురు కౌన్సలర్ లు జహీరాబాద్ పురపాలక సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు అదేవిధంగా పద్మశాలీలు రాజకీయ ఎదుగుదల కోసం నేను ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు మంచి ప్రతిభ శాలిలు అదేవిధంగా ప్రతి కార్యక్రమాన్ని ఐక్యతతో నిర్వహిస్తారు అనేక రకాల కులాలకు ఆదర్శంగా నిలుస్తారు అని మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహించిన చోట గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పద్మశాలి భవనం నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్నందున దానిని సంపూర్ణంగా తీర్చిదిద్ది పద్మశాలి కుల బంధువులకు అందించుటకు నా నిధుల నుండి రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సూచనల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల సంఖ్య మేరకు టికెట్లు కేటాయించుటకు నా వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు అందుకు సంతోషం వ్యక్తం చేసిన జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు తెలంగాణ రాష్ట్రం మిల్లన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు హర్షధ్వనాలు తెలియజేసినారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ పద్మశాలీలు మంచి సౌమ్యులు మృదు సభవులు అనేక రంగాలలో ప్రతిభ కనబరుస్తారు. ప్రతిభవంతులుగా ఉంటారు అదే విధంగా జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ఎదుగుదలకు నా వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలిపినారు అదేవిధంగా ఈ ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏమైనా నిధుల కొరత ఉన్నట్లయితే మంత్రి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు సాధించి పద్మశాలి నూతన భవనంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు ప్రతి సంవత్సరం పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యమత్యంతో ఉంటూ ఇలాంటి వనభోజనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్ గడ్డం నాందేవ్ మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత జహీరాబాద్ పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పువ్వుల సంతోష్ న్యాయ వాదులు కర్దాస్ పవన్ డాక్టర్ ఒగ్గు విటల్ కనికుంట్ల నర్సింలు సగం విటల్ టీచర్ గుండ్ల మల్లన్న బండారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వయంకృషి రాష్ట్ర అవార్డు గ్రహీత మరెల్లి వెంకటయ్య సుదర్శన్ పొడిపాక నాగరాజు సగం విజయ్ అడిగే అంజన్న గడ్డం పాండు గూడ జగన్ పెగడ శ్రీనివాస్ ఇంజమూరి మల్లేశం కొండా శివరాజ్ కూడా జగన్ గుండ్ల మల్లన్న గాజుల వెంకట్ పల్లె శ్రీనివాస్ మహిళా సంఘం నాయకులు పండాల రమాదేవి కొండా వసంత పెగడజ్యోతి దేవదేశీ శ్యామల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు.....

-పేట మండల విద్యాధికారి వెంకటేశం....



-పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.సోమవారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులు కలెక్టర్ గా పూజ.డిప్యూటీ కలెక్టర్గా రాఘవి. డీఈవోగా రాధిక డిప్యూటీ డీఈవోగా ఆయేషా.ఎంఈఓ గా నాగలక్ష్మి. హెచ్ఎం గా కీర్తన ఉపాధ్యాయులుగా సరళ మానస అఖిల శ్రీవల్లి తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు రాధిక అశ్విని రాణి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు....

## ఆపద ఉన్నవారికి అండగా ఉంటా గుర్రపు మచ్చేందర్



నారాయణఖేడ్:

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే జిఎంఆర్ ఫౌండేషన్ ఉద్దేశమని గుర్రపు మచ్చేందర్ అన్నారు. సోమవారంనాడు మనూర్ మండలంలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగుళ్ల మల్లేశ్వరి భర్త చనిపోయి కుటుంబ పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికైనా ఏ ఆపద ఉన్న తనకు సంప్రదించాలని కోరారు. తనకు సాధ్యమైనంతవరకు సాయం చేస్తానని కోరారు. కృష్ణపూర్ తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, ర్యాల మడుగు తాజా మాజీ ఎంపీటీసీ అంబ్రె నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్, అనుముల తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మారుమ్రోగిన తుక్కాపూర్



కొల్చారం (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 10:

మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం గురు స్వామి శ్రీశైలం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. తుక్కాపూర్ గ్రామమంతా శివనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సన్నిధానం గురుస్వామి శ్రీశైలం మరియు సన్నిధానం స్వాములు,ఇతర గ్రామల స్వాములు మరియు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సతీష్ కుమార్,క్రిష్ణ(కిట్టు), మహేందర్ లు అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు . మరియు ఈ పూజ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారికి మరియు ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ సన్నిధానం స్వాములు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థు ల గెలుపే లక్ష్యం

దా : మురళిదర్ గౌడ్



మెదక్ (ప్రజాజ్యోతి )

బిజెపి జిల్లా కార్యాలయంలో మెదక్ అసెంబ్లీ లో ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వి .మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పని విభజన చేయడం జరిగింది. టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి బిజెపి విజయ దంక మోగించడం పక్కా అని తెలియజేశారు. కార్యకర్తలు అందరూ సైనికుల్లాగా పనిచేసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు , అసెంబ్లీ ప్రభారి వీణ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మధు, శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, లోకేష్ రాజు శివ,రంజిత్ రెడ్డి,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం తప్పుడు సర్వేలతో నక్ష రోడ్డు మాయం...

- ఇటు రైతులకు అటు పారిశ్రామికవేతల మధ్య కొరివిగా మారిన రోడ్డు

-ఉన్నతధికారులు స్పందించాలని ముప్పిరెడ్డి పల్లి గ్రామ రైతుల ఆందోళన

మనోహరాబాద్, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి )



పరిశ్రమల ఏర్పాటుకోసం గత ప్రభుత్వం కొండాపూర్ పారిశ్రామిక వాడ ఏర్పాటు రైతుల నుండి భూములు తీసుకుని పరిశ్రమల శాఖ కు అందించింది ఇంతవరకు బాగానే పరిశ్రమల ఏర్పాటుకు స్థానిక రెవెన్యూ అధికారులు ఇష్టారీతిలో సర్వే చేసి భూములు అప్పగించారు.భూముల కేటాయింపు లో కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతం కు అనుకుని ఉన్న ముప్పిరెడ్డి పల్లి రైతులు వ్యవసాయ భూములు అనుకుని ఉండగా రైతుల పొలాలకు వెళ్లే నక్ష దారి ఎన్నో ఏళ్లుగా ఉండగా పరిశ్రమల ఏర్పాటు కోసం అధికారులు చేసిన అసంబద్ధ సర్వే వల్ల తాము వాడుకుంటున్న దారి పరిశ్రమలకు కేటాయించిన స్థలలోకి వెళ్ళిపోయింది అని తెలియడం తో ముప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు అధికారుల తీరు పై బగ్గుమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ దారి ని తమకు కేటాయించి మిగతా భూములు ఏమైనా చేస్కోండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.లేకుంటే తమ రైతుల నుండి సేకరించిన భూములను తిరిగిచ్చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్య పై ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# మల్లన్న స్వామి దీవెనలు ప్రజలందరికీ లభించాలి





-కాశగుట్ట మల్లన్న జాతరకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

-మల్లన్న స్వామి దర్శించుకున్న బాలరాజు యాదవ్

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10



రామాయంపేట పట్టణంలో కాశకుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వందల సంవత్సరాల నుండి ప్రజలు పూజలు నిర్వహిస్తూ వారికి కొంగుబంగారంగా వెలిసినాదని స్థల పురాణం తెలుపుతున్నది స్వయంభుగా కాశగుట్టపై వెలిసిన మల్లన్న స్వామికి ప్రతి సంవత్సరం బాగా మాసంలో జరిగే జాతథ ఉత్సవాలు అతి వైభవంగా కొనసాగుతాయి యాదవులు ఎనిమిది రోజులపాటు ఉపవాసాలు పరిశు ద్రంగా ఉంటూ స్వామివారికి బోనాలు బండ్లు పండుగ నిర్వహిస్తారు ఈ సంవత్సరం మల్లన్న స్వామి దర్శించుకోవడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యేకు యాదవ సంఘం పెద్దమనుషులు భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మల్లన్న స్వామికి పూజ నిర్వహించి రామాయంపేట పట్టణంతో పాటు మెదక్ నియోజకవర్గ ప్రజలందరూ కూడా మల్లన్న స్వామి ఆశీస్సులను ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ గొర్రె పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ మల్లికార్జున స్వామిని కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు





# శ్రీ మాధవానంద స్వామి కర కమలములచే రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన







**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10**

మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా మాత ఆలయం లో సోమవారం రోజున వేదమంత్రోచ్చారణాలతో శ్రీశ్రీ మాధవానంద స్వామి దివ్య కర కమలములచే రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మాధవానంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తియే మోక్ష మార్గమని అందరూ దేవారాధన చేయాలని ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించాలని భక్తులను ఉద్దేశించి తెలిపారు అదే విధంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం పోరాట సమితి అధ్యక్షుడు ఎలికట్ట విజయకుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ ప్రముఖులు కృష్ణ గౌడ్ పుండరీకం గౌడ్ గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ పరిసర ప్రాంతాల భక్తులు చిన్నలు పెద్దలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# అభ్యంతరాలు తెలియజేయండి



**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి )10 ఫిబ్రవరి,**

మెదక్ మండలంలోని రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలంలో మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై అభ్యంతరాలు తెలపాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ఔసోమవారం మెదక్ మండలం రాజ్ పల్లి, హవేలీ ఘన్పూర్ మండలం మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల అభ్యంతరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మద్దుల వాయి,రాజ్ పల్లి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసుకోవడం జరిగిందని మద్దుల వాయు (08) పోలింగ్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, 8 వార్డులు ఉన్నాయని 189 పురుష ఓటర్లు ఉండగా, 231 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. రాజ్ పల్లి లో (10) వార్డులకు గాను (10) పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయగా 959 పురుష ఓటర్లు ,1097 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. పొలిటికల్ పార్టీలు పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన అభ్యంతరాలు తెలపాలని ఈ సమావేశం ద్వారా అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో, డిపిఒ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవుని లగ్నం అగ్నిగుండాలు

**-కౌడిపల్లిలో కొనసాగుతున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10**

మండల కేంద్రమైన కౌడిపల్లి లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున పూజారి ఒగ్గు శేఖర్ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుల చే మల్లికార్జున స్వామి వారి లగ్నం అగ్నిగుండాలు తొక్కుట ధ్వజస్తంభం ఉక్కు గొలుసు తెంపుట బోనాలు శివ సత్తుల నృత్యాలతో తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఉక్కు గోలుసు తెంపుట అగ్గి గుండాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి జాతర ఉత్సవాలలో కౌడిపల్లి చుట్టూ గ్రామాల భక్తులు కౌడిపల్లి గ్రామ చిన్నలు పెద్దలు గ్రామ ప్రముఖులు గోకుల్ యాదవ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# దత్తగిరి పీఠానికి అరుదైన గౌరవం

**-జూన అఖాడ మహామండలేశ్వర గా**


**- సిద్దేశ్వరానందగిరి మహారాజ్**

**-తెలంగాణ స్వామీజీకి అరుదైన గౌరవం**

**-రాష్ట్రం నుంచి ఏకైక వ్యక్తిగా గుర్తింపు**

**-ఆనందం వ్యక్తం చేసిన మఠాధిపతులు భక్తులు**

**జహీరాబాద్, ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి కి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ కు అరుదైన గౌరవం లభించింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహా కుంభమేళాలో వివిధ అఖాడలకు సంబంధించిన మఠాధిపతులు, పీఠాధి పతులు పాల్గొన్నారు. ఇందులో శంకరాచార్యులు స్థాపించిన జూన అఖాడ ఒకటి (అఖిలభారత పంచదశనామ జూన అఖాడ) ఇది పరమేశ్వరుడు, దత్తాత్రేయ భగవానుని ఆరాధన దీని యొక్క లక్ష్యం. జున అఖాడకు తెలంగాణ రాష్ట్రం నుంచి మహామండలేశ్వర అధిపతిగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ ను జున అఖడ అధిపతి ఆచార్య శ్రీ 1008 అవదేశా నందగిరి మహారాజ్ సంబంధిత మఠాధిపతులు, అధికారులు సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ ను ఎంపిక చేసి 1008 బిరుదుతో పాటు మహా మండలేశ్వర్ గా పట్టాభిషేకం నిర్వ హించారు. దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి సంబంధించిన సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ను మహామండలేశ్వర అధిపతిగా నియమించడంపై ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, వివిధ ఆశ్రమాల మఠాధిపతులు పీఠాధి పతులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# చెరువులో పడి రైతు మృతి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 10**




చెరువులో పడి రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజి పేట గ్రామంలో సోమవారం రోజున చోటుచేసుకుంది వరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజిపేట గ్రామానికి చెందిన రాజం నర్సింలు 38 వ్యవసాయం చేస్తూ బర్లు మేపుతు%శీ%టాడు అదే క్రమంలో ఆదివారం రోజున పని ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చాడు ఆదివారం రోజున సాయంత్రం ఇంటి నుండి బయలుదేరి రాత్రి 11 గంటల వరకు నర్సింలు ఇంటికి రాలేదు కుటుంబ సభ్యులు నర్సింలు కోసం వెతుకగా ఆచూకీ తెలియలేదు సోమవారం రోజున ఉదయం ఆరు గంటల నుండి వెతకగా చెరువు ప్రాంగణాన నర్సింలు యొక్క సెల్ ఫోను కనిపించడంతో చెరువులో గాలింపు చేయగా నర్సింలు శవం దొరికింది మృతుని భార్య రాజం నీలమ్మ వ్యవసాయంలో పంట నష్టం రావడంతో మూడు లక్షల వరకు అప్పు చేశాడని అప్పు ఎలా తీర్చాలో తెలియని పరిస్థితిలో చెరువులో దూకి మృతి చెందాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు

## రైతుల పంట పొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్.



ప్రజా జ్యోతి ప్రతినిధి, ఫిబ్రవరి 10, బీ ర్కూరు.

కామారెడ్డి జిల్లా, బీర్కూరు మండలములోని ,జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఏడీఏ అరుణ, ఎంఏవో కార్తీక్, ఏఈవోలు, రైతులతో కలిసి దామరంచ, రైతునగర్, కొల్లూరు శివారులో వరి పొలాలను సందర్శించి సాగునీటికి సంబంధించిన రైతుల సమస్యలను ఆలకించి సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## అంబరాన్నంటిన పెద్దాయన జన్మదినం వేడుకలు



ప్రజా జ్యోతి ప్రతినిధి, ఫిబ్రవరి 10

రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ ఛైర్మెన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి ,నియోజకవర్గ నాయకులు, బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సందీప్, యూత్ ఐ కాన్ శశికాంత్, ప్రజలు,అభిమానులతో కలిసి జన్మధినాన్ని జరుపుకున్న పోచారం .
తన జన్మదినం సందర్భంగా ఇష్ట దైవం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు .ఈ సందర్భంగా పోచారం కు, అక్షింతలతో ఆశీర్వదించిన పండితులు. అనంతరం వర్ని మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు నసురుల్లాబాద్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేశారు. అనంతరం బాన్సువాడ పట్టణంలోని తన పుట్టినరోజు పురస్కరించుకుని మొక్కలను నాటి, నివాసం వద్ద స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన బారీ కేక్ ను కట్ చేశారు.
ఈసందర్భంగా బాన్సువాడ మరియు వర్ని మండల కేంద్రాలలో పోచారం అభిమానులు ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరాన్ని ప్రారంభించి, దాతలను అభినందించారు.




# పాఠశాల భవనా నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన





-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్,ఫిబ్రవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )

మండలం చిరాగ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థ కు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారు సోమవారం నాడు పాఠశాల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా??సిద్దం. ఉజ్వల్‌రెడ్డి హాజరు అయి ప్రత్యేక పూజ లతో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్. సుభాష్, చిరాగ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మరియు ఆయా మండలాల అధ్యక్షులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తతంగం: రోడ్డు ప్రమాదాలు





-కుటుంబాల్లో కల్లోలం యువత పెడదారి పట్టడం

-ప్రజల ఆరోగ్యానికి ముప్పు అధికారులు నిర్లక్ష్యం

రాజంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండల కేంద్రం మరియు సమీప గ్రామాల్లో కల్తీ కల్లు తతంగం విచ్చలవిడిగా వ్యాపిస్తోంది. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ప్రధాన లక్ష్యంగా మారుతున్నాయి. కల్తీ కల్లు దుకాణాలు రోడ్డు ప్రమాదాలను ప్రేరేపిస్తున్నాయి, అనేక కుటుంబాలు ఆరోగ్యం మరియు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రభుత్వ అధికారులు మరియు పోలీసు శాఖలు ఈ సమస్యను పట్టించుకోకపోవడం వలన ఈ తతంగం అనియంత్రితంగా విస్తరిస్తోంది. కల్తీ కల్లు తయారీలో రసాయనాలు, యూరియా, నిద్ర మాత్రలు వంటి హానికరమైన పదార్థాలు ఉపయోగించబడుతున్నాయి. ఈ కల్లు సేవించిన వ్యక్తులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా మరియు మానసికంగా దెబ్బతింటున్నాయి. యువత ఈ కల్తీ కల్లు వ్యసనానికి గురవుతోంది. చదువులు, ఉపాధి అవకాశాలు కోల్పోయి, వారు చెడు మార్గంలోకి నడుస్తున్నారు. కుటుంబాల్లో తల్లిదండ్రులు ఈ సమస్యను ఎదుర్కోలేక బాధపడుతున్నారు. ప్రభుత్వం మరియు అధికారులు ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారులు మరియు గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాలపై సఖ్త్ పరిశీలనలు నిర్వహించాలని, కల్తీ కల్లు తయారీ మరియు విక్రయాన్ని నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే, యువత మరియు సమాజం యొక్క భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, కల్తీ కల్లు తతంగానికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. లిముగింపు:కల్తీ కల్లు సమస్య రోజురోజుకు విషమిస్తోంది. ప్రభుత్వం మరియు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యువత మరియు కుటుంబాల భవిష్యత్ కోసం ఈ సమస్యను పరిష్కరించడం అత్యవసరం. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఈ తతంగాన్ని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారు. ప్రజలు తమ భవిష్యత్తు కోసం తక్షణ చర్యలు కోరుతున్నారు.

# కుల వివక్ష కు పాల్పడ్డ నిందితున్ని 24 గంటల్లో రిమాండ్ చేయాలి






**- అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి**

**-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య**

తాడ్వాయి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి

కుల వివక్ష చూపి ఆలయం నుండి గెంటివేసిన నిందితున్ని 24 గంటల్లోగా అరెస్టు చేయాలని తాసిల్దార్ రహీముద్దీన్ ను ఆదేశించారు .ఈనెల నాలుగున జరిగిన మల్లికార్జున స్వామి ఉత్సవాలో పాల్గొని ఆలయంలో భజన చేపడుతున్న కూరల రమేష్ ను అగ్గి లాంటి దేవుడు మీరు ఇక్కడ ఉండకూడదు అంటూ వివక్షకు పాల్పడ్డ చిన్న గొల్ల సాయిలు ను తక్షణమే అరెస్టు చేయాలని అన్నారు. ఈ సంఘటన తో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కి పడ్డదని ,మండలంలోని గ్రామాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దని కుల వివక్షత పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు .గత సంవత్సరం మండల కేంద్రంలో కులాంతర వివాహం చేసుకున్న దంపతుల కు కుల బహిష్కరణ చేశారని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనల కు పునరావృతం కావద్దని, దుర్మార్గమైన చర్య అంటూ వారికి బుద్ధి ప్రసాదించాలని మల్లికార్జున ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలో అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం లేదని దళిత సంఘాల నాయకులు రాష్ట్ర చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు .అధికంగా కులాంతర వివాహాలు జరుగుతున్నప్పటికీ వివక్షత కు పాల్పడం హేయమైన చర్యని సూచించారు .అన్ని కులాల యువతి యువకులు సోదర భావంతో మెలగాలని కుల వివక్షకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. అనంతరం బిసి, ఎస్, ఎస్టి సంఘాల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం దళిత నాయకులు చైర్మన్ కు సన్మానం చేపట్టారు .రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో రహీముద్దీన్ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చైర్మన్ ను సన్మానించిన మండల దళిత నాయకులు



తాడ్వాయి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య ను సన్మానించిన తాడ్వాయి మండల దళిత నాయకులు. మండలంలోని బ్రహ్మాజీ వాడి గ్రామంలో కుల వివక్షణ విషయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మదంన్ బక్కి వెంకటయ్య వచ్చిన సందర్భంగా అతనికి ఘనంగా తాడువాయి మండల దళిత నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కులం పేరుతో ఎవరు దూషించిన , ఎంతటి వారైనా ఊరుకునేది లేదని వారు తెలిపారు. అందరూ సోదర భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్క గణేష్, కార్యదర్శి గైని రాజలింగం ,లింగంపేట ఉపాధ్యక్షులు భూపతి ,ఆర్టిఐ రాష్ట్ర కార్యదర్శి లెగ్గాల రాజు, నెల్లూరు గంగారం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

రాజంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

కుల సంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కుల సంఘాలకు వాహనాలు అందించడంతో పాటు దేవస్థానాల నిర్మాణానికి తన సొంత నిధులతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా, రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో కుమ్మరి సంఘం ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఎమ్మెల్యే ఈ అభివృద్ధి పనులను చేపట్టారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రభుత్వ పనులు ప్రారంభం!

**-ప్రజల ఆందోళన, ఎంపీడీవో స్పందన లేదు**



రాజంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తూ ప్రభుత్వ పనులు రాజంపేట మండల పరిధిలోని అన్నారం తాండ గ్రామంలో ఐదు లక్షల నిధులుతో నూతన సీసీ రోడ్డు పనులు సోమవారం ప్రారంభించబడ్డాయి. ఈ విషయంలో స్థానిక ఎంపీడీవో అధికారి రఘురాం కు పరుమాళ్ళు ఫోన్ చేసినప్పటికీ, అతను స్పందించలేదు. ఈ పనులు ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తున్నాయని మరియు ఇది ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించే ప్రయత్నంగా పరిగణించబడుతోంది. గ్రామంలోని ప్రజలు ఈ పనుల ఆపాలని ఆందోళన చెందుతున్నారు. పనులను తక్షణం ఆపాలని మరియు ఎన్నికల కోడ్ ని కఠినంగా పాటించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక పంచాయతీరాజ్ అధికారులు ఈ పనులు ప్రారంభించడానికి కారణాలు మరియు అనుమతులు ఇవ్వబడిన విధానం గురించి వివరణ ఇవ్వాలి. అయితే, ఇది ఎన్నికల కోడ్ ని ఉల్లంఘిస్తున్నందున, ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవడానికి ఎంతైనా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వ్యాధి సోకినా కోళ్లు రాకుండా పోచారం వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):

కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలిన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వ్యాధి బారిన పడిన కోళ్లు రాకుండా నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఇటీవల కాలంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వ్యాధి సోకినా కోళ్లు జిల్లాలకు రాకుండా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. పౌల్ట్రీ రైతులు కోళ్లకు వ్యాది సోకకముందే నివారణ చర్యలు తీసుకోవాలని ఏమైనా ఇబ్బంది తలెత్తుతే వెంటనే మండల పశువైద్యాధికారులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రవికుమార్, సిబ్బంది ఉన్నారు.



## హనుమంతు ఆరోగ్యం పై ఆరా తీసిన ఎమ్మెల్యే బిఎంఆర్



తాండూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హనుమంతు గత వారం రోజులపాటు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమవారం రోజు గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం విషయంలో కార్యకర్తలకు అండగా ఉంటానని ఏ ఆపద వచ్చిన తను కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. పేదల ఆరోగ్యం కి పెద్ద పేట వేసేందుకు రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. అలాగే అత్యవసర పరిస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకున్న ఎంతోమందికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించమని చెప్పారు. ఈ హన్మంతును పరిమర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,బొట్టు నర్సిములు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పాత్లావత్ గట్ట్యా నాయక్ పుట్టిన రోజు

పరిగి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :

బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటి చేసిన పాత్లావత్ గట్ట్యా



నాయక్ పుట్టిన రోజు ను సోమవారం ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా పాత్లావత్ గట్ట్యా నాయక్ పూలమాలలు వేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, యం రవీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు డుమ్మా

బషీరాబాద్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రతి సోమవారం రోజు ప్రజావాణి నిర్వహిస్తున్నారు కానీ ఇట్టి కార్యక్రమానికి పలు శాఖ అధికారులు డుమ్మా కొడుతున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి బషీరాబాద్ తాహశీల్దార్ వెంకటేష్, మండల అభివృద్ధి అధికారి, విజయ్ కుమార్, ఏఈ యశ్వంత్, మండల సూపరిండెంట్ విజయ్ కుమారి హాజరవ్వడం జరిగింది. మిగతా శాఖ అధికారులు, ఎనర్జీ ఎస్, విద్యుత్, ఫారెస్ట్, హెల్త్, సమైక్య, విద్యాశాఖ, ఆర్టీసీ,పలు శాఖ అధికారులు ప్రజావాణి కి హాజరు కాలేకపోయారు. ఈ కార్యక్రమానికి హాజరుకాని శాఖ అధికారులపై, పై అధికారులకు నివేదిక ఇస్తామని తాహశీల్దార్ ఎంపీడీవో అన్నారు.

# తెలదొరలపై తొలి తిరుగుబాటు యోధుడు


-ఫిబ్రవరి11 తిలకా మాంజీ జయంతి..!

-గుమ్మడి లక్ష్మీనారాయణ,

-సామాజిక రచయిత

రామారెడ్డి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

మరుగునపడిన స్వాతంత్ర్యోద్యమ వీరులను మననం చేసుకునే తరుణంలో ఝూర?ండ్ కు చెందిన తిలకా మాంజీ' ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. ఝూర?ండ్ అంటేనే వీరోచిత పోరాటాల వేదిక అన్నది విదితమే. ఎన్నో ఉద్యమాలు ఆ నేలపైన ఊపిరి పోసుకున్నాయి. గిరిజన వీరులు తమ హక్కుల కోసం ప్రాణాలకు ఎదురొడ్డి పోరాటం చేశారు. సిద్ధూ, కానూ, భూమిజ్ సర్దార్, వీర బుద్ధూ భగత్, తానా భగత్, భగవాన్ బిర్సా ముండా మొదలైన యోధులు పరాయి పాలకుల గుండెలలో అగ్నిజ్వాలలు రగిలించారు. ఈ మహాయోధుల త్యాగాలకు చరిత్రపుటలలో సముచిత స్థానం లభించలేదు. ఝూర?ండ్ నుంచి ఆంగ్లేయులపై వ్యతిరేకంగా తిరుగు బావుటా ఎగరేసిన ఆదివాసీ యోధుడు 'తిలకా మాంఢీ'. ఆదివాసీ పహాడియా తెగకు చెందిన తిలకా మాంఝి 1750, ఫిబ్రవరి 11న బిహార్ లోని సుల్తాన్ గంజ్ దగ్గర ఉన్న తిలకపూర్ అనే ఓ చిన్న గ్రామంలో జన్మించాడు. మాంఝి ధైర్యసాహసాలను మెచ్చిన స్థానికులు ఆయనకు %-%జబ్రా పహాడియా' అనే బిరుదు ఇచ్చారు. మాంఝి బాల్యం నుంచే బ్రిటీష్ వాళ్ల అరాచకాలను, ఆకృత్యాలను కళ్లారా చూశాడు. తమ భూములను, పంటలను తెల్లదొరలు దోపిడీ చేయడం మాంఝికి ఆగ్రహం తెప్పించింది. కొండకోనలలో పోరాటం...! శనాచార్ (బనాచారి జోర్) నుంచి మాంఝి బ్రిటిష్ వారిపై తిరుగుబాటుకు పిలుపునిచ్చాడు. ఆయన పిలుపు మేరకు భాగల్పూర్, సుల్తాన్ గంజ్ అడవులలో గిరిజన యోధులు పోరాటం చేశారు. 1767లో 17 ఏండ్ల వయస్సు కలిగిన తిలకా మాంఝి మహల్ ప్రాంతంలో బ్రిటిష్ సైనికులతో తలపడ్డారు. వీరి పోరాట ఉధృతిని తట్టుకోలేక గిరిజన వీరులను అణిచివేయడానికి బ్రిటిష్ పాలకులు అగస్టిన్ క్లీవ్ ల్యాండ్ అనే ప్రత్యేక అధికారిని నియమించారు. 1770లో తీవ్ర కరువు వచ్చింది. ఆ కష్టకాల పరిస్థితులను ఎదుర్కొంటూనే, గిరిజనులను కూడదీసిన మాంఝి దేశీయ, స్థానిక ఆయుధాలతో గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసాడు. ముంగేర్, భాగల్పూర్, సంతాల్, వర్ధణా ప్రాంతంలోని అడవులు, లోయలు, నదుల మధ్య శత్రువులతో పోరాటం చేశాడు. క్లీవ్ ల్యాండ్ వీరిని ఎదుర్కోవడంలో విఫలమయ్యాడు. తిలకా 1784, జనవరి 13న క్లీవ్యాండ్ ను హతమార్చాడు. దీంతో బ్రిటిష్ ప్రభుత్వం భయంతో కంపించిపోయింది. మాంఝి తిరుగుబాటు దేశంలో బ్రిటిష్ వారిపై జరిగిన తొలి తిరుగుబాటుగా పరిగణించబడింది. ఆయనను పట్టుకుని



హతమార్చాలని బ్రిటిష్ ప్రభుత్వం పథకం వేసింది. లిమహోన్నత త్యాగం...! సంగీతం, నృత్యాలతో వేడుక చేసుకుంటున్న తిలకా సంతాల్ బృందంపై దేశద్రోహి అయిన ఒక భూస్వామి సహాయంతో బ్రిటిష్ సైనికులు దాడి చేశారు. తన అనుచరులను, కొందరు గిరి పుత్రులను హతమార్చారు. మరి కొందరిని నిర్బందించారు. తిలకా మాంఝి తప్పించుకుని సుల్తాన్ గంజ్ కొండలకు చేరుకున్నాడు. బ్రిటిష్ సైన్యం అన్వేషణ కొనసాగించింది. ఫలితంగా అజ్ఞాతంలో ఉన్న సంతాల్ సైన్యం కష్టాల పాలైంది. తిండి, నీరు లేక నీరసించింది. సైనికులు ప్రాణాలు కోల్పోసాగారు. అయినా సంతాల్ సైన్యం గెరిల్లా యుద్ధం కొనసాగించింది. దురదృష్టవశాత్తు తిలకా మాంఝి తిలాపూర్ అడవులలో పట్టుబడ్డాడు. బ్రిటిష్ సైన్యం అతనిని అత్యంత కిరాతకంగా, నాలుగు గుర్రాలు కట్టి, నేలపై ఈడుస్తూ భాగల్పూర్ కలెక్టర్ నివాసానికి తరలించింది. 1785 ఫిబ్రవరి నెలలోనే ఒక మర్రి చెట్టుకి ఉరివేసి ఆ వీరుడిని హతమార్చింది. "ఈ భూమి నా కన్నతల్లి. నా మాతృభూమి. ఈ మాతృభూమి కోసం ఎవరికో శిస్తు చెల్లించడం ఏమిటి?" చిన్న వయసులో ఆలోచించి పరదేశీయులను ధిక్కరిం చిన ధీరుడు. దేశ స్వాతంత్ర్యం కోసం మహోన్నత త్యాగం చేసిన మహనీయుల సరసన చేరిన మాంఝి భారతీయులకు స్ఫూర్తి ప్రదాత. ఆయన త్యాగనిరతికి గుర్తుగా భాగల్పూర్లోఒక విశ్వ విద్యాలయానికి తిలకా మాంఢీ పేరు పెట్టారు. లినేటికీ మోగుతున్న పాట...! 'నీ శరీరం మీద కొరడాల వాన కురిసింది. వారు నిన్నుగుర్రాలకు కట్టి లాక్కు వెళ్లారు. అయినప్పటికీ వారు నిన్ను చంపలేకపోయారు. భాగల్పూర్ ప్రజల గుండెలలో నీవు సజీవుడవే, నిన్ను ఉరితాడుకు వేలాడదీశారు. అయినా భూస్వాములు, బ్రిటిష్ పాలకులు భయపడుతూనే ఉన్నారు. కోపంతో ఎర్రబడిన నీకండ్లు చావు నిన్ను మానుంచి దూరం చేయలేదని చెబుతూనే ఉన్నాయి. నిన్ను చంపిన తర్వాత కూడా నువ్వు బతికే ఉన్నావు. 'మంగళ్ పాండే' కాదు, నీవే ఆధునిక భారతదేశపు మొదటి 'తిరుగుబాటుదారుడివి' అనే అర్థాన్ని ఇచ్చే పాట ఆదివాసీ ప్రాంతాలలో ఇప్పటికీ మారుమోగుతూనే ఉంది.

# గ్రామ సంఘాలకు అంతర్గత ఆడిట్ నిర్వహణ





నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి10(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలో ఉన్న 12 గ్రామ సంఘాలకు అంతర్గత ఆడిట్ ను సోమవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సీబీవో ఆడిటర్ కుమార్,డిపిఎం సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సంఘాల నుంచి జరిగిన లావాదేవీలను సక్రమంగా నిర్వహించార అనే అంశంపై అంతర్గత ఆడిట్ ను నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు మండలంలో 24 గ్రామ సంఘాలకు ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు.మండల సమాఖ్య లావాదేవీలను ఇప్పటివరకు ఆఫ్ లైన్ లో నిర్వహించేవారని ఇప్పటి నుండి ఆన్లైన్ లో నిర్వహించే విధంగా మండల సమాఖ్య అకౌంటెంట్ కు అవగాహన కల్పించారు. ఇకపై మండల సమాఖ్యలో జరిగే లావాదేవీలు ఆన్ లైన్ లో ఎక్కడినుంచైనా వీక్షించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం జగదీష్ కుమార్,సీసీలు,వీవోఏలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం



-అబ్బురపార్చిన డోలు కళాకారుల విన్యాసాలు

-స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో వేద పండితులచే మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కల్యాణోత్సవం కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరై స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వారణాసి ఎల్వేరు బృంగి మఠము మలేఖేడ్ మఠ ఘన గురులింగ జంగమ చంపట్టాధ్యాక్షులు 108 కోటేశ్వర శివాచార్యులు రాస్నం మల్లయ్య స్వామి, కోకట్ శివరాజయ్య స్వామి, శివానంద స్వామి రాస్నం వైదికరత బీరుదాంకితులచే పూజా సమారంబము చేశారు. తదుపరి సర్వశ్రీ గొట్టపల్లి మల్లప్పు, పెద్దెముల్ బిరప్ప, నందర్వార్ బీరు బృందంచే డోలు కళాకారులు చేసిన విన్యాసాలు అందరిని అలరించాయి. అదేవిదంగా విశ్వనాథ్పూర్ బీరప్ప కుక్కింద పోషప్ప, నాగులపల్లి నరసింహ్మం కళాకారులచే ఒగ్గుకథ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాకుడు కిష్టప్ప మాట్లాడుతూ తన తండ్రి ఎల్లప్ప ఎంతోమందికి చేసిన సేవ కార్యక్రమాలతో పాటు జాతర ఉత్సవాలు ఉత్సవాలు నిర్వహించడం



జరుగు తుందన్నారు. గత 29 సంవత్సరాలుగా బిజ్వార్, బొంకులు గ్రామ ప్రజల సహకారంతో ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ జాతర ఉత్సవాలకు తాండూరు మండలం తో పాటు యాలాల మండలం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేక మంది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం దేవాలయ నిర్వాహకులు కుర్వ చిలకమ్మ, కుర్వ బాలమ్మ, కుర్వ విజయ, కిష్టయ్య, కుర్వ శ్రీలత, బసంతు, కుర్వ మమత, బాల్ రాజ్, కుర్వ శిరీష మహేష్ కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, పలువురు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# పట్టభద్రులు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలి

-ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



సిద్దిపేట ప్రజాజ్యోతి :

పట్టభద్రుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ సేవ చేసేందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కోరారు. జిల్లా కేంద్రం సిద్దిపేట మున్నూరు కాపు సంక్షేమ సంఘ భవనంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పట్టభద్రులు నిరుద్యోగులు ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించారు. అనంతరం ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.. ఉన్నతమైన ప్రొఫెసర్ ఉద్యోగానికి రీజన్ చేసి పట్టభద్రుల హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ గా పోటీగా పోటీ చేస్తున్నాను అన్నారు. తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ప్రతి నెల జీతం లోంచి 30% పట్టబదుల సంక్షేమానికి వినియోగించానన్నారు. పట్టభద్రుల నిరుద్యోగుల సమస్యలను వారి బాధలను దగ్గరుండి చూసిన తనకంటే బాగా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేరని స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసుకుని కోట్లాది రూపాయలను సంపాదించి నరేందర్ రెడ్డి పట్టపద్రులు ఎమ్మెల్సీ పోటీ చేస్తుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. రాజకీయాలు చేయడానికి రావడం లేదని నూతన ఓ రవడికి నాంది పలికేందుకు వస్తున్నాను అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తల్చుకుంటే చరిత్ర సృష్టించవచ్చని నిరూపిస్తామన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులందరూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జగదీశ్వర చారి, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు వందలాది మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

# పేదలకు వెలుగు దివ్వేగా బసవ ఆప్టికల్స్

-18 ఏండ్లుగా కంటి ఆపరేషన్లు

తాండూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి:-

ఎంతోమంది కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్దులు, పేదలకు వెలుగు దివ్వగా వికసిస్తూ అందరి మదిలో స్థానం సంపాదించుకుంది తాండూర్ పట్టణంలోని బసవ ఆప్టికల్స్. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం మార్వాడి బజార్లో గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న బసవ ఆప్టికల్స్ కంటి ఆపరేషన్ల కోసం ఎలాంటి డబ్బులు ఆశించకుండా కంటి సమస్యతో బాధపడుతున్న వృద్ధులకు కన్న కొడుకులే చూడని విధంగా ఉన్న నేటి సమాజంలో మీకు అండగా ఉన్నానంటూ బసవ ఆప్టికల్స్ నిర్వాహకుడు నాగరాజ్ మెరుగైన శాస్త్ర చికిత్సలతో కంటి ఆపరేషన్లు చేయించి అందరి మన్ననాలు పొందుతున్నాడు. బసవ ఆప్టికల్స్ ముందు అనేక ప్రాంతాల నుండి ఉచిత కంటి ఆపరేషన్ల కోసం కోసం ప్రతి సోమవారం, గురువారం రోజులలో నాగరాజు రాకకోసం ఎదురుచూస్తున్న సన్నివేశాలు కనిపిస్తుంటాయి. బసవ ఆప్టికల్స్ మర్వాడి బజార్, తాండూర్ నందు ఉదయం



10.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటలవరకు అందరికీ నిత్యం అందుబాటులో ఉంటాడు. ఇప్పటి వరకు సుమారు 30 వేలకు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించి వృద్ధుల కళ్ళలో వెలుగులు నింపిన నాగరాజు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానంటూ భరోసా ఇస్తున్నాడు. తను ఆరోగ్యంగా ఉన్నంతవరకు పేదలకు వృద్ధులకు సేవలు అందిస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

# కొమురవెల్లి గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం

కొమురవెల్లి ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :



ఆదివారం రోజున కొమురవెల్లి గ్రామంలో వడ్డూరి శ్రీనిధ్ అనే చిన్నారి పై వీధి కుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతను సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. కొమురవెల్లి మల్లన్న జాతరకు వచ్చిన పెద్ద సముద్రాల గ్రామానికి చెందిన చిన్నారులపై కూడా తీవ్రంగా దాడి చేయడం జరిగిందని గ్రామ యువకులు తెలుపడం జరిగింది. దీనిపై కొమురవెల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కారోబార్ కి వినతిపత్రం అందజేసి వీధి కుక్కల, పందుల బెడద నుంచి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ యువత ఏర్పుల మహేష్, గొల్లపల్లి ఆంజనేయులు, గజ్జె అశోక్, ఏర్పుల శ్రీనివాస్, సానాది కరుణాకర్, పొట్లచెరువు బాబు, కొయ్యడ సంజీవులు, ఎక్కలదేవి వినయ్, సార్ల వినయ్, భైరి హరీష్, గుండా మహేష్, దొడ్ల ప్రవీణ్, సానాది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డి డి లు కట్టించుకొని గొర్రెలు ఇవ్వకుండా జాప్యం చేసింది మీరు కాదా?



**చిన్నకోడూర్, జనవరి 10(ప్రజా జ్యోతి):**

గొర్రెల స్కిం పేరుతో యాదవ్ లను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంమే నని .మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో యాదవులకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. గొర్రెల స్కీమ్ తో కోట్లు సంపాదించుకొని యాదవులను మోసం చేసింది మీరు కాదా అన్నారు. గొర్రెల పథకం పేరున డబ్బులు కట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకు కూడా డిడి డబ్బులు వాడుకుంది మీ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులు కట్టనా డీడీ డబ్బులను తిరిగి ఇచ్చి వారిని ఆదుకున్నాడన్నారు. గొర్రెల పథకం పేరుతో కోట్లు సంపాదించుకున్న బీఆర్ఎస్ దళారీలను బతికించి, బీఆర్ఎస్ నాయకులు బతికారు అన్నారు. గొల్ల కురుమల పథకం పేరుతో కాగితాలతో లబ్ధి పొందారనీ, గొర్రెలతో మాత్రం లబ్ధి పొందలేదన్నారు. అగ్రవర్ణ కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్ కట్టించి, యాదవులకు రేకుల షెడ్ల అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో అణగారిన వర్గాలకు ఏ మేలు జరగలేదన్నారు. యాదవుల ఉసురు తగిలే బీఆర్ఎస్ కొట్టుకుపోయారన్నారు. ఇకనైనా అబద్ధాలు చెప్పడం మానుకోవాలని బిఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో లెక్కలు కూడా రాసుకొనీ అ లెక్కలు ఎం చేశారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యాదవ సమ్మేళనం జిల్లా యూత్ అధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, ఉప అధ్యక్షులు బుద్ధి రమేష్ యాదవ్, నాయకులు పొన్నల రాజేష్, కొమ్ము ప్రశాంత్, పాకాల భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ కు స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరి



**సిద్దిపేట ( నంగునూర్ )ప్రజాజ్యోతి :**

సిద్దిపేట – ఎల్కతుర్తి జాతీయ నిర్మాణం లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూర్ మండలం రాజ గోపాల్ పేట గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, పుట్ పాత్ తో కూడిన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ఇటీవల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కి లేఖ రాశారు . ఈ మేరకు సానుకూలంగ స్పందించి హరీష్ రావు కు కేంద్ర మంత్రి గడ్కరి తిరిగి లేఖ రాసారు .లేఖలో వ్రాసిన జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా రాజ్ గోపాల్ పేట్ గ్రామంలో సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ సిస్టమ్ తో పుట్ పాత్ నిర్మాణం చెపట్టాలని కోరారని.వాటి ఏర్పాటు కు చర్యలు చెపట్టాలని అధికారులను ఆదేశించామని చెప్పారు.. ఈ సందర్బంగా లేఖ కు స్పందించి రాజగోపాల్ పేట్ వద్ద సెంట్రల్ లైటింగ్ పుట్ పాత్ డ్రైనేజ్ ఏర్పాటు కు సానుకూలంగ స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరి కి మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు...

# దౌల్తాబాద్ కాంగ్రెస్ జడ్పిటిసి రేసులో కూనిగిరి నరేందర్

**ఎ-దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి టికెట్ ఎవరికి దక్కే నో**

**కొడంగల్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి న్యూస్ :**



తెలంగాణ రాష్ట్రంలో ముందుగా జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లు నిర్వహిస్తారనే సమాచారంతో కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం ఆశావాహులు తమకున్న పరచాలతో పైరవీలు చేస్తున్నారా అనడంలో సందేహం లేదు అందునా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కావడం విశేషం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి టికెట్ కోసం చాలామంది ఆశావాహులు పావులు కదుపుతున్న రు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, సత్యపాల్ , కోట్ల హనుమంతు , కునిగిరి నరేందర్ తదితరులు తమ వంతు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం , కునిగిరి నరేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి సన్నితంగా ఉన్న నాయకునితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి జడ్పీటీసీ టికెట్ తనకు కేటాయించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని సమాచారం. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కావడంతో దాదాపు అన్ని మండలాలలో ఆశావాహులు అధికంగా ఉన్నారనే సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో%ఎ% కార్యకర్తలతో చర్చిస్తారని సమాచారం .

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**సిద్ధిపేట ప్రజాజ్యోతి :**



గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మలజగ్గారెడ్డి గారు తెలిపారు. స పొన్నాల దాబాల వద్ద కరీంనగర్ లో నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి కాసేపు ఆగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గరెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోని యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో పెద్దపీట వేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతున్నదని అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ టిపిసిసి సెక్రెటరీ దేవులపల్లి యాదగిరి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మెరుగు రాజు కలిముద్దీన్ షాబుద్దీన్ దాసాంజనేయ బొమ్మల ప్రవీణ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం

**గజ్వేల్ ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి )**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి ఇటీవల తన పదవీకాలం ముగిసిన సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజమౌళి గుప్తా సేవలు అభినందనీయమని ఐదు సంవత్సరాలు విజయవంతంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గంతో మమేకమై ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారని వైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉంటారు అనడానికి రాజమౌళి నిదర్శనం అని, ఇటీవల తన పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమౌళికి వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, తూప్రాన్ మాజీ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్ సి సంతోష్, తోట బిక్షపతి, అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, అంతునూరు శివకుమార్, ఉత్తనూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, దొంతుల సత్యనారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎగిరిన కాషాయం గల్లీలో ఎగిరేవరకు విశ్రమించవద్దు







**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ సోమవారం భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో ఎగిరిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయన్నారు గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు. 317 జీవో,ప్రమోషన్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని,టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

**-అదనపు డీసీపీ బస్వారెడ్డి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



పిల్లలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలతో పరిపూర్ణత సాధిస్తారని అదనపు డీసీసీ బస్వారెడ్డి అన్నారు. శివాని నాట్యాలయం 20 వార్షికోత్సవ వేడుకలు డ్యాన్స్ ఫెస్టివల్ పురస్కరించుకుని ఆదివారం జరిగిన కార్యక్రమానికి డీసీసీ బస్వారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చూస్తే కన్నుల పండుగుగా ఉందన్నారు. ప్రస్తుతం కళలు అంతరించిపోతున్నసమయంలో చిన్నారులకు నాట్యం, భరతనాట్యం, కూచిపూడి లాంటివి శిక్షణ ఇస్తున్న శివాని నాట్యాలయం నిర్వాహకులు నవనీతకు, చిన్నారులకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టాలన్నారు. చిన్నపిల్లలు మొక్క లాంటివారని ఎలా పెంచితే అలా పెరుగుతారని అన్నారు. పిల్లలను చిన్నప్పుడు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలకు ప్రోత్సహిస్తే వారు మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. మరో అతిథి విజయానంద్ మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని నాట్యమండలి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు నాట్యం నేర్పడంతో వారి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ పాఠశాల చైర్మన్ గోవర్ధన్, జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ విజయానంద్, ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ లావణ్య తదితరులున్నారు.

# సాటాపూర్ లో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్టాపన.

రెంజల్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి ):





రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో సోమవారం రోజున పోచమ్మ తల్లి మరియు నవగ్రహాల విగ్రహాలను ఘనంగా పునః ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున పోచమ్మ తల్లి మరియు నవగ్రహాల విగ్రహాలను పునప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ను వేద పండితుల మంత్రోచ్చారణలతో యజ్ఞం, మరియు హెూమం, నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహెూన్నతమైన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులకు గ్రామ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ సభ్యులు కంఠం గంగారాం, నగేష్, ప్రేమ్ కుమార్, శంకర్,గంగాగౌడ్,సాయిలు,గ్రామ పెద్దలు నందకుమార్, గంగాధర్ గౌడ్,నితిన్, సాయిలు, మధు,భూమేష్,గోపిక్రిష్ణ, అనిల్,రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈవో



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. సోమవారం ప్రయోగ పరీక్షలు జరుగుతున్న ఇందల్వాయి మోడల్ జూనియర్ కళాశాల,వెక్టార్ జూనియర్ కళాశాల,ఎస్సార్ జూనియర్ కళాశాల,ధర్మారంలోని సాంఘిక సంక్షేమ కళాశాల,నారాయణ జూనియర్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. అనంతరం డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజియుద్దిన్ అస్లామ్,కనకమహాలక్ష్మి,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 10 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు.

# జడ్చర్ల టౌన్ సిఐ గా కమలాకర్ బాధ్యతలు స్వీకరణ

**-హైదరాబాద్ ఐజి ఆఫీస్ మల్టీ జోన్ వి ఆర్ కు ఆదిరెడ్డి బదిలీ**

జడ్చర్ల : ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల పట్టణ టౌన్ సిఐగా బి కమలాకర్ సోమవారం రాత్రి 10:00 గంటల సమయంలో బాధ్యతలు స్వీకరించారు కమలాకర్ కమిషనరేట్ మల్టీజోన్ 2 సిద్దిపేట నుండి జడ్చర్ల టౌన్ కు బదిలీ అయ్యారు ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆదిరెడ్డి హైదరాబాద్ ఐజి ఆఫీస్ మల్టీ జోన్ 1 విఆర్ కు బదిలీ అయ్యారు. అప్పటివరకు జడ్చర్ల పట్టణ సిఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆదిరెడ్డి కు ఎలాంటి సమాచారం లేకుండా బదిలీ కావడం బదిలీపై వచ్చిన సుజీ నేరుగా బదిలీ ఆర్డర్స్ తో జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్కు రాత్రి 10 గంటలకు నేరుగా బదిలీ ఆర్డర్ తో వచ్చి బాధ్యతలు స్వీకరించడం చర్చనీయాంశంగా మారింది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమలాకర్ బాధ్యతలు స్వీకరించి నేరుగా ఇంటికి వెళ్లినట్టు సమాచారం